RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932



PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 319 | శనివారం 21 - 06 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-


## చంద్రబాబుతో

# చర్చలకు సిద్ధం

- ఏపీ వల్లే బనకచర్ల వివాదం మొదలైంది
- గోదావరి - బనకచర్ల అంశంపై ఢిల్లీలో మాట్లాడిన రేవంత్ రెడ్డి
- ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటన
- ఏపీ కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైందని వెల్లడి
- పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేది కాదు
- రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి



గోదావరి - బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో ఆయన చిట్ చాట్‌లో మీడియాతో మాట్లాడారు. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో చర్చలకు సిద్ధమని వెల్లడించారు.ఒక రోజు కాదు 4 రోజులైనా చర్చిద్దాం : కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైందని, పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం - మిగతా 2 లో

## ఆ ఐదు పంచాయతీలు తెలంగాణకు అప్పగించాలి



- పోలవరం ముంపు గ్రామాలపై కవిత ఆందోళన
- పోలవరం ప్రాజెక్టు నిర్వహణను ఉమ్మడి ఏపీలోనే వ్యతిరేకించామన్న కవిత
- తెలంగాణకు చెందిన 7 మండలాలను ఏపీకి అన్యాయంగా అప్పగించారని ఆరోపణ
- పోలవరం సామర్థ్యం పెంచడంతో ముంపు పెరుగుతోందని ఆందోళన

పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురవుతున్న ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణకు అప్పగించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ నెల 25న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులతో నిర్వహించ తలపెట్టిన 'ప్రగతి ఎజెండా' సమావేశంలో ఈ మేరకు - మిగతా 2 లో

## ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా!




- నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు
- అమెరికా పర్యటన కంటే ఒడిశాకే తన ప్రాధాన్యత అన్న ప్రధాని మోదీ
- ట్రంప్ ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించానని వెల్లడి
- ఒడిశాలో బీజేపీ ప్రభుత్వ మొదటి ఏడాది పాలనను కొనియాడిన ప్రధాని

# అమెరికాతో అణు చర్చలు జరిపే ప్రసక్తే లేదు

- అణు ఒప్పందాలపై చర్చలకు రావాలని అమెరికా కోరిందన్న ఇరాన్
- తమపై దాడులు ఆగేంత వరకు చర్చలు ఉండవని స్పష్టీకరణ
- ఇజ్రాయెల్ దాడుల వెనుక అమెరికా ఉందని అనుమానిస్తున్నామన్న ఇరాన్




## స్విస్ బ్యాంకుల్లో భారీగా

# తగ్గిన భారతీయుల డిపాజిట్లు

- గత దశాబ్ద కాలంలో స్విస్ బ్యాంకుల్లో 18 శాతం తగ్గిన భారతీయుల డిపాజిట్లు
- స్విస్ నేషనల్ బ్యాంక్ డేటాలో వెల్లడి
- 2015లో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు సుమారు రూ.45,000 కోట్లు
- 2024 నాటికి భారతీయుల డిపాజిట్లు తగ్గాయి
- ప్రపంచంలోని అనేక ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థలు ఉన్న దేశాల్లో డిపాజిట్లు కూడా తగ్గుముఖం



గత పదేళ్లలో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు దాదాపు 18 శాతం తగ్గాయి. 2015లో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు సుమారు 425 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లు (సుమారు రూ.45,000 కోట్లు) ఉండగా, అవి 2024 నాటికి 346 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు (రూ.36,600) తగ్గాయి. ఈ మేరకు స్విస్ నేషనల్ బ్యాంక్ తాజా గణాంకాలను విడుదల చేసింది.స్విస్ నేషనల్ బ్యాంక్ డేటా ప్రకారం, కొవిడ్ మహమ్మారి సమయంలో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు గణనీయంగా పెరిగాయి. ఈ డిపాజిట్లు పది సంవత్సరాల గరిష్ఠ స్థాయి 602 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లను తాకాయి. అయితే కొవిడ్ ముగిసిన తర్వాత స్విస్ బ్యాంకులో మళ్లీ భారతీయుల డిపాజిట్లు తగ్గడం ప్రారంభించాయి. 2023లో 309 మిలియన్ స్విస్ ఫ్రాంక్ ల డిపాజిట్లు ఉన్నాయి.

- మిగతా 2 లో

# 'అధికారం- కుటుంబ రాజకీయాలే ముఖ్యం'




- కాంగ్రెస్- ఆర్‌జేడీలకు అధికారం- కుటుంబ రాజకీయాలే ముఖ్యం
- బిహార్‌లో రూ.10,000 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఈ సందర్భంగా కాంగ్రెస్-ఆర్‌జేడీ కూటమిపై ప్రధాని మోదీ విమర్శల వర్షం

## వేదికపై కంటతడి పెట్టిన ద్రౌపది ముర్ము




- పిల్లలు ఎంతో అందగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యారు
- రాష్ట్రపతి 67వ పుట్టినరోజు సందర్భంగా పలువురు అంధ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ గీతాలు ఆలపించారు
- 'కన్నీళ్లు ఆగలేదు. పిల్లలు చాలా చక్కగా పాడారు. ఇది వారి హృదయం లోతుల్లోంచి వచ్చిన పాట'
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## యోగా డే కార్యక్రమాన్ని

# గ్రాండ్ సక్సెస్ చేద్దాం

- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, రాష్ట్రవ్యాప్త వేడుకలకు పిలుపు
- విశాఖ ఆర్కే బీచ్‌లో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు హాజరు
- యోగాతో శారీరక, మానసిక ఒత్తిడి దూరమవుతుందన్న చంద్రబాబు
- వాడవాడలా యోగా సాధనతో చరిత్ర సృష్టిద్దామని పిలుపు



ఆంధ్రప్రదేశ్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు ప్రజలకు పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా యోగా సాధనలో సరికొత్త రికార్డు సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు. యోగా - మన సంస్కృతి, మన ఆరోగ్యం యోగా మన ప్రాచీన సంస్కృతిలో భాగమని, అది మనకు లభించిన అమూల్యమైన సంపద అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. శారీరక, మానసిక ఒత్తిళ్లను తగ్గించడంలో యోగా పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. "యోగాను నిత్యం - మిగతా 2 లో

## వారిని

# ఓ కంట కనిపెట్టండి



పల్నాడు జిల్లా, సత్తెపల్లి పర్యటనలో వైసీపీ పార్టీ నేతలు చంపేస్తాం, నరికేస్తాం అంటూ బహిరంగంగానే విధ్వంసం సృష్టించడంపై.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. సినిమా డైలాగ్స్ నిజజీవితంలో ఆచరిస్తామంటే సాధ్యం కాదని.. అలాంటివారి పట్ల కఠినంగా వ్యహరించాలని పోలీసులకు సూచించారు. పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పర్యటనలో వైసీపీ పార్టీ నేతలు చంపేస్తాం, నరికేస్తాం అంటూ బహిరంగంగానే విధ్వంసం సృష్టించడంపై.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. అనుమతులు లేకుండా డీజేలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు నిబంధనలు తుంగలో తొక్కి ఇరువురు వ్యక్తుల మరణానికి కారణమైనందుకు ఇప్పటికే పోలీసులు చర్యలకు దిగారు. అల్లర్లకు - మిగతా 2 లో

- డిప్యూటీ సీఎం పవన్ ఆదేశం..
- సత్తెపల్లి పర్యటనలో వైసీపీ పార్టీ నేతలు బహిరంగంగానే విధ్వంసం సృష్టించడంపై.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందన
- సినిమా డైలాగ్స్ నిజజీవితంలో ఆచరిస్తామంటే సాధ్యం కాదు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమయ్యారు
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## మొదటిపేజీ తరువాయి

### అమెరికాతో అణు చర్చలు జరిపే ప్రసక్తే లేదు



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింతగా ముదురుతున్నాయి. తమపై ఇజ్రాయిల్ దాడులు కొనసాగిస్తున్నంత కాలం అమెరికాతో ఎలాంటి అణు ఒప్పంద చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఇరాన్ ఖరాఖండిగా స్పష్టం చేసింది. ఒకవేళ ఇరాన్ చర్చలకు ముందుకు రాకపోతే, రెండు వారాల్లోగా ఆ దేశంపై దాడులకు దిగే విషయంపై నిర్ణయం తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్చరించిన నేపథ్యంలో ఇరాన్ ఈ వైఖరిని వెల్లడించింది.ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ ఈ విషయంపై స్పందిస్తూ, అణు ఒప్పందంపై చర్చలకు రావాల్సిందిగా అమెరికా కోరిందని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఆ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. ఇరాన్‌పై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడుల వెనుక ఖచ్చితంగా అమెరికా హస్తం ఉందని తాము అనుమానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దాడులతో తమకు ఎలాంటి సంబంధం లేదని అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నప్పటికీ, అమెరికా ప్రోత్సాహంతోనే ఇజ్రాయిల్ ఈ దుందుడుకు చర్యలకు పాల్పడుతోందని ఇరాన్‌తో పాటు అనేక దేశాలు విశ్వసిస్తున్నాయని ఆయన అన్నారు.

### చంద్రబాబుతో చర్చలకు సిద్ధం



ఉండేది కాదని రేవంత్ రెడ్డి తెలిపారు. ఏపీ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోందని, బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైందని అన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దామని, ఒక రోజు కాదు 4 రోజులైనా చర్చిద్దామని కోరారు.రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని, న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దామని, వివాదాల పరిష్కారంలో తనకు ఎలాంటి బేషజాలు లేవని చెప్పారు. ఇద్దరు వ్యక్తులు కాదని, రాష్ట్రాల మధ్య వ్యవహారమని అన్నారు. విభజన చట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలని, విభజన చట్టం ప్రకారం గతంలో ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చలు జరిపామని, అనేక అంశాలను ముఖ్యమంత్రి స్థాయిలో చర్చించామని అన్నారు.

### యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం



ఆచరిద్దాం. మన జీవన విధానంలో అంతర్భాగంగా మార్చుకుందాం. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నుంచే దీనికి నాంది పలుకుదాం" అని ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి అన్నారు. యోగా సాధన ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు."ప్రధాని నరేంద్ర మోదీ గారి సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్ లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం. అలాగే రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం" అని ఆయన దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. వారసత్వంగా మనకు అందిన ఈ యోగా విద్యను మనమంతా ఆచరించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.ం

### ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా!



అమెరికా పర్యటనకు రావాలంటూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి వచ్చిన ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించానని, ఒడిశా పర్యటనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఒడిశాలో పర్యటించిన ఆయన, జగన్నాథుని భూమికి రావడం తనకెంతో ముఖ్యమని పేర్కొన్నారు. అంతకుముందు బీహార్‌లో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోదీ, మధ్యాహ్నం ఒడిశా చేరుకుని రోడ్ షో, బహిరంగ సభలో పాల్గొన్నారు.జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేసి, వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారని, విందులో పాల్గొని చర్చించుకుందామని చెప్పారని అన్నారు."జగన్నాథుని క్షేత్రానికి వచ్చేందుకు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని నేను వినమ్రంగా తిరస్కరించాను" అని మోదీ బహిరంగ సభలో వెల్లడించారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వ తొలి ఏడాది పాలనను ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. "ఒడిశాలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చింది. పూరీ జగన్నాథ ఆలయానికి చెందిన నాలుగు ద్వారాలను, రత్న భండార్‌ను తిరిగి తెరిపించింది" అని ఆయన అన్నారు.ఈ పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ రూ.18,600 కోట్లకు పైగా విలువైన 105 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఒడిశా విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించడంతో పాటు, పలు కొత్త రైళ్లను కూడా జెండా ఊపి ప్రారంభించారు.అంతేకాకుండా, 'లక్షపతి దీదీలు' సహా పలువురు లబ్ధిదారులను సత్కరించారు. తాగునీరు, నీటిపారుదల, ఆరోగ్య మౌలిక సదుపాయాలు, గ్రామీణ రహదారులు, వంతెనలు, జాతీయ రహదారులు, రైల్వే మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులు వీటిలో ఉన్నాయి. గతేడాది జూన్ ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాని మోదీ రాష్ట్రానికి రావడం ఇది ఆరోసారి.

## స్విస్ బ్యాంకుల్లో భారీగా తగ్గిన భారతీయుల డిపాజిట్లు

మొదటిపేజీ తరువాయి

2024లో అవి 37 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లు పెరిగి 346 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు చేరుకున్నాయి. ఈ వార్షిక పెరుగుదల ఉన్నప్పటికీ గత దశాబ్ద కాలంలో డిపాజిట్లు తగ్గాయి. అయితే, స్విస్ బ్యాంకులో భారతీయుల డిపాజిట్లు మాత్రమే కాదు. ప్రపంచంలోని అనేక ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థలు ఉన్న దేశస్థుల డిపాజిట్లు కూడా తగ్గుముఖం పట్టాయి.యూకే జాతీయుల డిపాజిట్లు 2015లో 44 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల నుంచి 2024 నాటికి 31 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి.చైనా దేశస్థుల డిపాజిట్లు కూడా తగ్గుముఖం పట్టాయి. 5.01 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల నుంచి 4.3 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి.భారత్ పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశీయుల కూడా స్విస్ బ్యాంకులో డిపాజిట్లను తగ్గించారు.గత పదేళ్లలో స్విస్ బ్యాంకుల్లో పాకిస్థాన్ జాతీయుల డిపాజిట్లు భారీగా తగ్గాయి. పాకిస్థాన్ దేశస్థుల డిపాజిట్లు 2015లో 947 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లుగా ఉన్నాయి. కానీ 2024 నాటికి 241 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు గణనీయంగా తగ్గాయి. డిపాజిట్లలో దాదాపు 75 శాతం తగ్గుదల కనిపించింది.బంగ్లాదేశ్ జాతీయుల విషయంలో కూడా ఇదే ధోరణి కన్పించింది. స్విస్ బ్యాంకుల్లో బంగ్లా దేశీయుల డిపాజిట్లు 2015లో 48 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లు ఉన్నాయి. 2024లో కేవలం 12.6 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి. దాదాపు 73 శాతం డిపాజిట్లు తగ్గాయి.సౌదీ అరేబియా పౌరుల డిపాజిట్లు గత పదేళ్లలో దాదాపు సగానికి తగ్గాయి. 2015లో 8.3 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల డిపాజిట్లు ఉండేవి. అవి 2024 నాటికి 4.8 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి.అమెరికన్ జాతీయుల డిపాజిట్లలో కూడా భారీ తగ్గుదల కనిపించింది. స్విస్ బ్యాంకుల్లో వారి డిపాజిట్లు 2015లో 64.2 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లు ఉండేవి. 2024 నాటికి అవి 24.4 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు పడిపోయాయి. దాదాపు 62



శాతం తగ్గుదల కనిపించింది.స్విస్ నేషనల్ బ్యాంక్ విడుదల చేసిన డేటా ప్రకారం, స్విస్ బ్యాంకుల్లో విదేశీ డిపాజిట్లు తగ్గుతున్న విస్తృత ధోరణి కనిపించింది. నిబంధనలను కఠినతరం చేయడం, పెరిగిన పరిశీలన, అంతర్జాతీయ ఆర్థిక పారదర్శకత నిబంధనలలో మార్పులు వంటి వివిధ కారణాల వల్ల స్విస్ బ్యాంకుల్లో విదేశీ డిపాజిట్లు తగ్గుతున్నాయి.గత దశాబ్దంలో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు తగ్గాయి. అయితే, 2021లో కొవిడ్ సమయంలో డిపాజిట్లలో తాత్కాలిక పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత మళ్లీ డిపాజిట్లు తగ్గుముఖం పట్టాయి.

## 'అధికారం- కుటుంబ రాజకీయాలే ముఖ్యం'

మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్-ఆర్‌జేడీ కూటమిపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శల వర్షం కురిపించారు. కాంగ్రెస్-ఆర్‌జేడీలు అధికారం కోసం, తమ సొంత కుటుంబాలను ప్రోత్సహించడంపైనే దృష్టి పెడతాయని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం పని చేస్తుందని అన్నారు.బిహార్‌లోని సివాన్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగించిన ఆయన, రూ.10,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను అంకితం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిహార్‌లో జంగిల్ రాజ్, గూండా రాజ్ పాలన సాగించి, రాష్ట్రాన్ని దోచుకున్న కాంగ్రెస్-ఆర్‌జేడీలకు ఓట్లు వేయవద్దని ప్రధాని కోరారు."కాంగ్రెస్, ఆర్‌జేడీలు బిహార్‌కు పెట్టుబడులు తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. కనుక వాళ్లు ఎప్పటికీ బిహారీల హృదయంలో స్థానం సంపాదించలేరు. నా బిహారీ సోదరులు, సోదరీమణులు అత్యంత క్లిష్టపరిస్థితుల్లోనూ కూడా పనిచేసి, తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తారు. వారు ఎప్పుడూ తమ ఆత్మగౌరవం విషయంలో రాజీపడరు. కానీ కాంగ్రెస్-ఆర్‌జేడీలు బిహార్ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాయి.మీ కోసం, మీ పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. సంపన్న బిహార్ వైపు ప్రయాణిస్తున్న మనల్ని ఆపేందుకు ప్రయత్నిస్తున్న వారిని మైళ్ల దూరంలో ఉంచాలి. బిహార్ కచ్చితంగా మేక్ ఇన్ ఇండియాకు కేంద్రంగా మారుతుంది."

**ఎన్‌డీఏ హయాంలోనే అభివృద్ధి!**

ప్రధాని మోదీ ఎన్‌డీఏ హయంలో బిహార్‌లో చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. "ఎన్‌డీఏ ప్రభుత్వంలో బిహార్‌లో 1.5 కోట్లకు పైగా ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చింది. 1.5 కోట్ల ఇళ్లకు నీటి కనెక్షన్ అందించింది. రాష్ట్రంలో 45వేలకు పైగా కామన్ సర్వీస్ సెంటర్లను ప్రారంభించింది. బిహార్ పురోగతి కోసం, మనం ఈ వేగాన్ని నిరంతరం పెంచుకుంటూ పోవాలి. గత 10 ఏళ్లలో బిహార్?లో దాదాపు 55 వేల కి.మీ మేర గ్రామీణ రోడ్లు నిర్మించడం జరిగింది" అని మోదీ చెప్పారు.

**బిహార్‌దే పెద్ద పాత్ర!**

భారతదేశ ఆర్థిక పురోగతిలో బిహార్? పెద్ద పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. "నేను నిన్ననే



విదేశాల నుంచి తిరిగి వచ్చాను. నేను ప్రపంచంలోని ప్రధాన సంపన్న దేశాల నాయకులతో మాట్లాడాను. భారతదేశం సాధిస్తున్న వేగవంతమైన అభివృద్ధి చూసి, వాళ్లందరూ చాలా ఇంప్రెస్? అయ్యారు. భారత్ కచ్చితంగా ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక సూపర్ పవర్ అవుతుంది. అందులో బిహార్ కచ్చితంగా పెద్ద పాత్ర పోషిస్తుంది" అని ప్రధాని మోదీ అన్నారు.

**జంగిల్ రాజ్!**

'బిహార్‌లో అంతకు ముందు జంగిల్ రాజ్, గూండా రాజ్ ఉండేవి. నేటి యువతీయువకులు 20 ఏళ్ల క్రితం నాటి బిహార్ దుస్థితి గురించి కథలు, కథలుగా విని ఉంటారు. కానీ వారికి ఒకప్పటి జంగిల్ రాజ్ పరిస్థితులు గురించి తెలియదు. ఆ దుస్థితి మళ్లీ రాకూడదు. అందుకే ఎన్‌డీఏ ప్రభుత్వం- బాబూ రాజేంద్ర ప్రసాద్, బ్రజ్‌కిశోర్ ప్రసాద్ వంటి గొప్ప వ్యక్తుల జీవిత లక్ష్యాన్ని దృఢ సంకల్పంతో ముందుకు తీసుకెళ్తోంది. రాష్ట్ర అభివృద్ధికి అనుగుణంగా ఈ రోజు ఈ వేదికపై వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించాం' అని ప్రధాని మోదీ అన్నారు.

## వారిని ఓ కంట కనిపెట్టండి



మొదటిపేజీ తరువాయి

కారణమైన వారిపై వరసగా కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఉపముఖ్యమంత్రి పవన్ పోలీసులకు ఆదేశమిచ్చారు. అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడేవారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని సూచించారు.జగన్ ఓదార్పు పర్యటనలో వైసీపీ నేతలు సృష్టించిన హడావుడి అంతా ఇంతా కాదు. 2029లో తాము అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరికేస్తామంటూ పుష్ప డైలాగులతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమయ్యారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ ఘాటుగా స్పందించారు. సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయి..వాటిని ఆచరణలో పెడతాము. ఆ డైలాగులకు అనుగుణంగా మేం ప్రవర్తిస్తాం అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదని అన్నారు.ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. ఎవరైనా చట్ట ప్రకారం నియమనిబంధనలను పాటించేలా చూడాలని సూచించింది. ఈ క్రమంలోనే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా స్పందించారు. కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించదని.. కచ్చితంగా అలాంటివారిపై రౌడీ షీట్లు తెరిచి అసాంఘిక శక్తులను అదుపు చేస్తామని అన్నారు. అశాంతిని, అభద్రతను కలిగించేవారికి మద్దతుగా అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడుతున్నవారి పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారిని ఓ కంట కనిపెట్టాలని పోలీసులను ఆదేశించారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయకపోగా.. వారిని సమర్థించేలా మాట్లాడేవారి నేరమయ ఆలోచనలను చేసేవారిని ప్రజలంతా గమనించాలి కోరారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచిపోకూడదని పేర్కొన్నారు.

## వేదికపై కంటతడి పెట్టిన ద్రౌపది ముర్ము

మొదటిపేజీ తరువాయి

ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ డిసేబిలిటీని సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలు ఎంతో అందగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యానని చెప్పారు.భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేదికపైనే భావోద్వేగానికి గురయ్యారు. కంట తడి పెట్టారు. రాష్ట్రపతి 67వ పుట్టినరోజు సందర్భంగా డెహ్రాడూన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు అంధ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ గీతాలు ఆలపించారు. ఈ క్రమంలోనే ద్రౌపది ముర్ము భావోద్వేగానికి లోనయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది.ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ డిసేబిలిటీ (ఎన్ఐఈపీవీడీ)ని సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలు ఎంతో అందంగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యానని చెప్పారు.'కన్నీళ్లు ఆగలేదు. పిల్లలు చాలా చక్కగా పాడారు. ఇది వారి హృదయం లోతుల్లోంచి వచ్చిన పాట' అని అన్నారు.పుట్టుకతోనే వైకల్యంతో పుట్టిన వారిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, వారిలో ఆత్మవిశ్వాసం నింపి ముందుకు తీసుకువెళ్తే ఒకనాటికి ఖచ్చితంగా వారు సక్సెస్ అవుతారని రాష్ట్రపతి అన్నారు. వైకల్యంతో ఉన్న పిల్లల సాధికారత, సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాల రూపకల్పన జరుగుతోందని చెప్పారు. వైకల్యంతో పుట్టిన పిల్లల సాధికారత కోసం పని




చేస్తున్న ఎన్ఐఈపీవీడీని అభినందించారు. ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్ (రిటైర్డ్), ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఆ ఐదు పంచాయతీలు తెలంగాణకు అప్పగించాలి

మొదటిపేజీ తరువాయి

ప్రకటన చేయాలని ఆమె కోరారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత ఈ వ్యాఖ్యలు చేశారు.పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడే తాము వ్యతిరేకించామని కవిత గుర్తుచేశారు. అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించి ప్రాజెక్టును ఆపేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించిందని ఆమె అన్నారు."2014లో మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి మంత్రివర్గ సమావేశంలోనే ఆర్డినెన్స్ తీసుకొచ్చి తెలంగాణకు చెందిన ఏడు మండలాలను అన్యాయంగా ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించారు. దీంతోపాటు 460 మెగావాట్ల సామర్థ్యం ఉన్న లోయర్ సీలేరు పవర్ ప్రాజెక్టును కూడా ఏపీకే ఇచ్చేశారు" అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పార్లమెంటులో



పోరాటం చేశామని, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని ఆమె విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యాన్ని 36 లక్షల క్యూసెక్కుల నుంచి 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకుంటూ పోవడం వల్ల ముంపు సమస్య తీవ్రమవుతోందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచించి, తక్షణమే పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ఆమె నొక్కిచెప్పారు.ముఖ్యంగా పురుషోత్తమపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. "రాబోయే జూన్ 25వ తేదీన ప్రధాని మోదీ నాలుగు రాష్ట్రాల సీఎంలతో 'ప్రగతి ఎజెండా' పేరిట సమావేశం నిర్వహిస్తున్నారు. ఆ సమావేశంలో ఈ ఐదు పంచాయతీలను తెలంగాణకు తిరిగి ఇస్తున్నట్లు ప్రకటించాలి" అని కవిత స్పష్టం చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 21 - 06 - 2025

## హుజురాబాద్ డిపో నుండి యాదగిరిగుట్ట, స్వర్ణగిరి,భద్రకాళి ఆలయాలకు ప్రత్యేక బస్సు సౌకర్యం





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి 20:** యాత్రికుల సౌకర్యార్థం హుజురాబాద్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఈనెల 27న యాదగిరిగుట్ట, స్వర్ణగిరి మరియు వరంగల్ భద్రకాళి ఆలయాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. ఈ బస్సు హుజురాబాద్ నుండి ఉదయం 4:00 గంటలకు బయలుదేరి అదే రోజున సాయంత్రం 5:00 గంటలకు తిరిగి హుజురాబాద్ చేరుకుంటుంది. ప్రయాణికుల కోసం వాటర్ బాటిల్ మరియు అల్పాహారం సౌకర్యం ఏర్పాటు చేశారు ప్రయాణ ఛార్జీలు పెద్దలకు రూ.1000/ , పిల్లలకు రూ.600/-గా నిర్ణయించబడ్డాయి.అడ్వాన్స్ బుకింగ్ కోసం 99592 25924, 97048 33971, 92471 59535, 94414 04841 నెంబర్లలో సంప్రదించవచ్చని, అలాగే ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని డిపో మేనేజర్ తెలిపారు.ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం లక్కీడ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక.



**నిర్మల్/జూన్ 20/తెలంగాణ సేన న్యూస్. :** జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో 1వ, 5వ తరగతులలో ప్రవేశాల కోసం విద్యార్థులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన జిల్లా అధికారులతో కలిసి లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వెనుకబడిన కులాల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల స్థాయిలో కార్పొరేట్ విద్యను అందించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎంపిక కాలేని విద్యార్థులు, తల్లిదండ్రులు నిరాశ చెందవద్దన్నారు. ఈ సంవత్సరం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం 1వ తరగతికి 83 దరఖాస్తులు అందగా, లక్కీ డ్రా ద్వారా 49 మందిని ఎంపిక చేయగా, 5వ తరగతికి 247 దరఖాస్తులు వచ్చి, 52 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఒక్కో తరగతికి తగినంగా ఉచిత రవాణా, వసతి, పుస్తకాలు, యూనిఫాం వంటి సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి వి. రాజేశ్వర్ గౌడ్, జిల్లా విద్యాధికారి పి. రామారావు, సహాయ సంక్షేమ అధికారి డి. లత, పర్యవేక్షకులు శ్రీదేవి, డిసిఓ ప్రశాంతి, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల వ్యాపారం

### మండల విద్యాశాఖ అధికారి ఎంఇఓ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది

### నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్



**భైంసా/జూన్ 20/తెలంగాణ సేన న్యూస్ :** భైంసా మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల బుక్స్, బ్యాగులు, యూనిఫాం అక్రమ విక్రయాలను, విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని దానితోపాటు ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్, లేకుండా షిటర్లలో పెడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు నోటు పుస్తకాలు, అమ్మిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాల పైచట్ల "పరమైన చర్యలు తీసుకొని షాప్స్ ను వెంటనే సీజ్ చేయాలని నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ మండల విద్యాశాఖ అధికారి %వీజూ% కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పల్లపు తులసీరామ్ మాట్లాడుతూ భైంసా మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థలు ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా, ఒరిజినల్ బిల్స్ ఇవ్వకుండా నిబంధనలకు విరు ద్ధంగా ఇష్టానుసారంతో బుక్స్, యూనిఫామ్ షూస్, బ్యాగ్స్, స్టేషనరీ సామాన్లని బయట సెటర్లో పెట్టి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. తెలియజేయడం జరిగింది. వాటిని వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో నవ తెలంగాణ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ మరియు భైంసా పట్టణ అధ్యక్షులు గోవింద్,శివకుమార్ శ్రీనివాస్,పాల్గొన్నారు.

## తానూర్ రైతు వేధికాలో ఆత్మ డైరెక్టర్లకు సన్మానం...



**తనూర్/జూన్ 20/తెలంగాణ సేన న్యూస్ :** తానూర్,మండల కేంద్రమైన తానూర్ లోని రైతు వేదికలో ఇటివల ఆత్మ డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన ముధోల్ మండలం లోని వివిధ గ్రామాలకు చేందిన మెల్ల శ్రీలత, బొంత సాయన్న, సద్దాం, భోజరాం, చక్రధర్ పటేల్,విరం సాయన్న, పతంగి కిషన్, లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి సన్మానించారు,ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు ప్రేమ నాథ్ రెడ్డి, కిషన్ పటేల్, పల్లె నగేష్, ఎండీ అజిజ్,రావుల శీను,ఆత్మసరూప్, మెల్ల సురేందర్,నల్లోల్లా పోతారెడ్డి,కిషన్ పటేల్. తదితరులు,పాల్గోన్నారు..

## దాతలు భద్దు తండ ప్రభుత్వ పాఠశాలకు వసతులు కల్పించండి

### స్కూల్ కి బెంచి లు ఆట వస్తువులు అందించగలరు

### లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు భూక్య సంతోష్ నాయక్




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 20 :** భద్దు తండా మారుమూల గిరిజన విద్యార్థులు చదువుకునే ,ప్రభుత్వ పాఠశాలకు వసతులు కల్పించాలని, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు భూక్య సంతోష్ నాయక్ కోరారు.శుక్రవారం జిల్లాలోని తుర్కపల్లి మండలం భద్దు తండా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సంతోష్ నాయక్ సందర్శించారు, సందర్భంగా మాట్లాడుతూ, భద్దు తండా గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లలు చదువుతున్నారు అని, అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిన గ్రామీణ ప్రాంత పిల్లలకు సరైన సౌకర్యాలు లేవు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా దాతలు ఉంటే పిల్లలకు కూర్చోవడానికి బెంచీలు ఆట, వస్తువులు అందించి తమ దాతృత్వాన్ని చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. దాతలు ప్రభుత్వ పాఠశాలలు ను దత్తత తీసుకొని అభివృద్ధి పరిచాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెగావత్ శేఖర్ నాయక్, అరుణ్ నాయక్ పాల్గొన్నారు

## చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది జూన్ 20 :** హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు గారి ఆదేశాలతో, కమలాపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఈరోజు చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో నిరుపేద చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ను అందించి వారి ఇళ్ళకు ముగ్గులు పోసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులు కళ్ళలో ఆనందంతో కాంగ్రెస్ పార్టీకి ప్రణవ్ బాబు గారికి రుణపడి ఉంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాసరావు, విష్ణు దాసు వంశీధర్ రావు, కంభంపాటి ప్రసాద్, ఆన్ కార్ అశోక్, మార్కెట్ డైరెక్టర్ కిన్నెర కృష్ణమూర్తి ,మసన చంద్రశేఖర్ ,వైనాల సాంబయ్య చేనేత కార్మికులు పాల్గొన్నారు

## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 28 మందికి జరిమానా,జైలు శిక్షలు

### రెండుసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తికి 3000 జరిమానా,పది రోజులు జైలు శిక్ష

### మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష,జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త

### వేములవాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్

**తెలంగాణ సేన,వేములవాడ,జూన్ 20 :** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 28 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 28 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు విధిస్తూ వేములవాడ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

**జైలు శిక్షలు,జరిమాన పడిన వారి వివరాలు :**



13 మందికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు జరిమానా.ఒక వ్యక్తి రెండుసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన దానికి అతనికి 3000 ఫైన్ మరియు పది రోజులు జైలు శిక్ష.ముగ్గురికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు మరియు మూడు రోజుల జైలు శిక్ష.ఒక వ్యక్తికి 3000 ఫైన్ మరియు ఐదు రోజులు జైలు శిక్ష.ఆరుగురికి ఒక్కొక్కరికి 4000 ఫైన్ మరియు నాలుగు రోజుల జైలు శిక్ష.నలుగురికి 3000 ఫైన్ మరియు రెండు రోజుల జైలు శిక్ష.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సీ.ఐ. మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్,రోడ్డు భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కిడ్నాప్, దొంగతనాన్ని ఛేదించిన నిర్మల్ పోలీసులు..

### కిడ్నాప్, దొంగతనానికి పాల్పడిన ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్.

**నిర్మల్ /జూన్ 20/తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా మామడ పోలీస్ స్టేషన్ పరిధిలో పొనకల్ గ్రామంలో చోటు చేసుకున్న కిడ్నాప్, హత్యాయత్నం, దొంగతనం కేసును నిర్మల్ పోలీసులు వేగంగా ఛేదించారు. బాధితుడు చిక్యాల హరీష్ కుమార్ రావు, Ex DCCB ఛైర్మన్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి, హత్యాయత్నం కు ప్రయత్నించి, బెదిరించి నగదు డిమాండ్ చేయడమే కాకుండా ఇంటిలోకి చొరబడి బంగారం, నగదును మరియు వాహనమును దొంగలించిన కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయటం జరిగింది.

కేసు నేపథ్యం: ప్రధాన నిందితుడు షేక్ హైదర్ (వయసు 39, వృత్తి డ్రైవర్, నివాసం: పోనకల్ గ్రామం) గతంలో ఇతను బాధితుడైన చిక్యాల హరీష్ రావు వద్ద డ్రైవర్ గా పనిచేసేవాడు, ఇతని ప్రవర్తన నచ్చక 6 నెలలకే పనిలోనుండి తీసివేయడం జరిగింది.దీనితో షేక్ హైదర్ పగ పెంచుకున్నాడు. అతను తన మిత్రుడు బానాల ప్రిన్స్ తో కలిసి ఈ కుట్రను పన్నాడు. వారి ప్రణాళిక మేరకు బానాల ప్రిన్స్ నివాసం గుంటూరు జిల్లా, తట్టురి రవి నివాసం విజయవాడ, కళకంటి సురేష్ నివాసం విజయవాడ, గూడె కోటేశ్వర రావు నివాసం విజయవాడ, మధుసూదన్ నివాసం పోనకల్ నిందితులుగా ఉన్నారు. కిడ్నాప్‌కు అవసరమైన కత్తులు, తాళ్లు, మాస్కులు, ప్లాస్టర్లు ముందుగానే సిద్ధం చేసుకున్నారు.

**కిడ్నాప్ ఘటన వివరాలు:**

కిడ్నాప్ కు ముందు నిందితులకు మధుసూదన్(పొనకల్) అనే వ్యక్తి హరీష్ రావు రాకపోకల వివరాలు తెలియజేస్తూ సహకరించాడు. దీని కోసం రెండు సార్లు ఎక్కి నిర్వహించారు. కిడ్నాప్ కోసం నిందితులు పటాన్ చెరువులో లాంగ్ డ్రైవ్ కోసం అని ఒక షిఫ్ట్ కార్ అద్దెకు తీసుకున్నారు. దానిలో అందరూ పొనకల్ కి చేరుకున్నారు. తేది: 15.06.2025 అర్ధరాత్రి సుమారుగా 1:45 గంటలకు, నిందితులు పొనకల్ గ్రామంలోని బాధితుడి ఇంటి పైకప్పు ద్వారా లోపల ప్రవేశించి, అతని చేతులు కాళ్ళు కట్టి, నోరుమూసి బెదిరించారు. బంగారు చైన్, రెండు బంగారు బిళ్ళలు, డైమండ్ ఉంగరం మరియు రూ. 5,000/- నగదును దొంగలించారు. అనంతరం బాధితుడిని అతని కారు ఇన్నోవా లో కిడ్నాప్ చేసి హైదరాబాద్ వైపు తరలించారు.

**కిడ్నాప్ తరువాత మార్గంలో జరిగిన ఘటనలు:**

బాధితుడిని రెండు కార్లలో (TS 01EF 0666 బాధితుని కారు మరియు %టూ 15FK 6442) హైదరాబాద్ వైపునకు తరలించడంలో నిందితులు జాగ్రత్తగా ప్రణాళిక అమలు చేశారు. కారులో నిందితులు బాధితుడిని కత్తులతో బెదిరిస్తూ, అతని బంధువులకు ఫోన్లు చేయించి రూ. 3 కోట్లు డిమాండ్ చేశారు. బాధితుడు హైదరాబాద్ లో ఉన్న బంధువులకు ఫోన్ చేసి డబ్బులు ఇచ్చేలా ఒత్తిడి ఎదుర్కొన్నాడు.నిర్మల్ జిల్లా పరిధిలో నిందితుడు హైదర్ బిజెపి మైనారిటీ మోర్చా కన్వీనర్ గా పనిచేయడం వల్ల అతనిని గుర్తిస్తారు అని ముందుగానే గుర్తించి టోల్ ప్లాజాలు తప్పించే మార్గాల్లో ప్రయాణించారు. మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద కార్ ఫాస్ట్ ట్యాగ్ స్కాన్ కాకపోవడంతో కారును ఆపాల్సి వచ్చింది. అదే సమయంలో బాధితుడు కట్లు విడిపించుకొని నిందితులను తోసి కారులో నుంచి బయటికి దూకి పరారయ్యాడు. దొరికిపోతామన్న భయంతో నిందితులు బాధితుని కారును టోల్ ప్లాజా కు కొద్ది దూరం లో వదిలేసి, వారు కిరాయికి తెచ్చుకున్న మరొక కారులో దోచుకున్న సొత్తు తో పరారయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ గారు, స్పందించి కేసును ఛేదించడం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచారు ,ఏఎస్పి నిర్మల్ రాజేష్ మీన ఐపిఎస్ నేతృత్వం లో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞాన సహాయం తో చాక చక్యంగా నాలుగు రోజుల్లోనే నిందుతులని పట్టు కోవటం జరిగింది.

**నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

కిడ్నాప్‌కు వాడిన కార్ (TS 15FK 6442)
బంగారు చైన్
బాధితుడి పర్సు
నగదు రూ. 2,000/-
6 సెల్ ఫోన్ లు
రెండు కత్తులు
రెండు ఇంచుల ప్లాస్టర్లు
నిందితులు వదిలివేసిన బాధితుని కారు %TS 01EF 0666

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ కిడ్నాప్ రాష్ట్రం లో చాలా సంచలనం సృష్టించింది. కిడ్నాప్ ను కేవలం మూడు రోజుల్లో




ఛేదించి నిందితులను పట్టుకోవటం జరిగింది. జిల్లా పోలీసులు ప్రజల రక్షణ కోసం కట్టుబడి ఉన్నారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలుంటే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు న్యాయం చేస్తూ, నేరాలపై కఠినంగా వ్యవహరిస్తుంది. ప్రజల సహకారం ఎంతో అవసరం. ఏవైనా అనుమానాస్పద చట్టవిరుద్ధ కార్యకలాపాలుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ ు విజ్ఞప్తి చేశారు. కేసు ఛేదనలో ఏ.ఎస్పీ నిర్మల్ రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐలు ప్రదీప్, శ్రీనివాస్, లింబాద్రి, శ్రీకాంత్, అశోక్, హెడ్ కానిస్టేబుల్ తాహెర్ ఖాన్,కానిస్టేబుల్స్ రాజేందర్, ముత్యం,సంతోష్,రాజు, సాయి కృష్ణ, ప్రవీణ్ దయాకర్,రమేష్, రాజ్ కుమార్, హోమ్ గార్డులు తక్కన్న,తిరుపతి,రమణ లను టీం లు చాకచక్యంగా పని చేశారు. వీరిని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐ.పి.ఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

**నిందితుల వివరాలు:**

1. షేక్ హైదర్ నివాసం పొంకల్,
2. బనాల ప్రిన్స్ నివాసం గుంటూరు
3. తట్టురి రవి నివాసం విజయవాడ
4. కళకంటి సురేష్ నివాసం విజయవాడ
5. గూడె కోటేశ్వర రావు నివాసం విజయవాడ
6. మధుసూదన్ (పొనకల్)

## ప్రభుత్వ పాఠశాలలు: మౌలిక వసతులే అసలైన పెట్టుబడి!

### వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ

### 9848559863

**జూన్ 20/తెలంగాణ సేన న్యూస్. :** ప్రతి తల్లిదండ్రికీ తమ పిల్లలు మంచి విద్యను అభ్యసించాలని, ఉన్నతంగా ఎదగాలని కోరిక ఉంటుంది. ఈ కోరిక ప్రైవేటు పాఠశాలల వైపు అడుగులు వేసేలా చేస్తోంది. ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్‌లు ఇస్తున్నా, చాలామంది తల్లిదండ్రులు అప్పులు చేసైనా, కష్టపడి కూలి పనులు చేసినా ప్రైవేటు పాఠశాలలకే తమ పిల్లలను పంపుతున్నారు. దీనికి ప్రధాన కారణం – మౌలిక వసతులు. ఒక తల్లిదండ్రిగా మీరు వ్యక్తం చేసిన ఆవేదన ఎంతో వాస్తవం. "ప్రైవేటు పాఠశాలల్లో కల్పించే మౌలిక వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తే, నేను కచ్చితంగా నా కూతురిని ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేస్తా. నాకు ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫామ్ వద్దు. పాఠశాలలో మౌలిక వసతులు కావాలి." – ఈ మాటలు చాలామంది తల్లిదండ్రుల మనసులోని మాట. సంచులపై కూర్చునే దుస్థితి – ఇది సరైన విద్యా వాతావరణమేనా? ప్రభుత్వ పాఠశాలల ప్రస్తుత పరిస్థితి చూస్తే మనసు కలచివేస్తుంది. ఇప్పటికీ చాలా చోట్ల విద్యార్థులు తరగతి గదిలో నేలపై కూర్చోవాల్సి వస్తోంది. "కింద కూర్చోవడానికి రాళ్లు గుచ్చుకుంటాయని సంచి తీసుకొని వెళ్లి సంచి పైన కూర్చోవాలి" %-% మీరు చెప్పిన ఈ వాక్యం ప్రభుత్వ పాఠశాలల దుస్థితిని కళ్ళకు కట్టినట్లు చూపుతోంది. ఒక విద్యార్థి తన బ్యాగును పుస్తకాలతో పాటు కుర్చీగా వాడుకోవాల్సి రావడం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు లేకపోవడం, తాగునీటి సమస్యలు, సరైన గాలి వెలుతురు లేని తరగతి గదులు, పగిలిన బెంచీలు %-% ఇవి కేవలం సౌకర్యాల కొరతే కాదు, విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యంపై, వారి అభ్యాస ప్రక్రియపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఇలాంటి వాతావరణంలో విద్యార్థులు ఏకాగ్రతతో ఎలా



చదువుకోగలరు? తరగతి గదిలో కూర్చోవడానికే ఇబ్బంది పడుతున్నప్పుడు, వారు పాఠాలపై దృష్టి పెట్టడం ఎలా సాధ్యం? విద్యార్థులు కేవలం పుస్తకాల్లోని జ్ఞానాన్ని మాత్రమే కాకుండా, పాఠశాల వాతావరణం నుండి క్రమశిక్షణ, పరిశుభ్రత, సౌకర్యవంతమైన జీవనం గురించి కూడా నేర్చుకుంటారు. మౌలిక వసతులు లేకపోవడం వల్ల ఈ విలువలు లోపిస్తాయి.

**బడిబాట' వర్సెస్ మౌలిక వసతులు: దేనికి ప్రాధాన్యత?**

ప్రభుత్వాలు 'బడిబాట' వంటి కార్యక్రమాలు నిర్వహించి, ఉచిత పుస్తకాలు, ఉచిత దుస్తులు అందిస్తున్నాయి. ఈ పథకాలు పేద విద్యార్థులకు ఎంతో సహాయపడతాయి అనడంలో సందేహం లేదు. కానీ, కేవలం వీటిని అందించడం వల్ల సరిపోతుందా? మీరు అడిగినట్లుగా, "విద్యార్థులు చదువుకోవడానికి సరైన వాతావరణం కూడా కల్పించాలి."

ఒక సినిమా థియేటర్‌లో స్క్రీన్, సౌండ్ సిస్టమ్ బాగున్నప్పుడు మాత్రమే ప్రేక్షకులు ఆసక్తిగా సినిమా చూస్తారు. అలాగే, ఒక పాఠశాలలో నాణ్యమైన బోధనతో పాటు, సరైన మౌలిక వసతులు ఉన్నప్పుడే విద్యార్థులు ఆసక్తిగా పాఠాలు వింటారు, పాఠశాలకు రావడానికి ఇష్టపడతారు. ఆధునిక తరగతి గదులు, చక్కని ఫర్నిచర్, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, ఆటస్థలాలు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సురక్షితమైన తాగునీరు – ఇవన్నీ ఒక విద్యార్థి సంపూర్ణ వికాసానికి అత్యవసరం.

**తల్లిదండ్రుల నమ్మకమే అసలైన విజయం**

తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు పడినా ప్రైవేటు పాఠశాలలకు పంపడానికి ప్రధాన కారణం అక్కడ లభిస్తున్న "సౌకర్యాలు" మరియు "మెరుగైన బోధన" అనే నమ్మకం. ప్రభుత్వ పాఠశాలలు కూడా ఈ విషయంలో మెరుగైతే, తల్లిదండ్రులు స్వచ్ఛందంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపుతారు. వారికి ఆర్థిక భారం తగ్గడంతో పాటు, తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందనే భరోసా కలుగుతుంది. "ప్రభుత్వ పాఠశాలలు మెరుగైతేనే ఆటోమేటిగ్గా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపుతారు. అప్పటివరకు ఎన్ని తాయిలాలు ప్రకటించినా అప్పు సప్పు చేస్తారు, కూలి నాలికి వెళతారు కానీ తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలకే పంపుతారు."

**– ఇది నిర్మొహమాటమైన సత్యం.**

ప్రభుత్వ పాఠశాలలు కేవలం విద్యా బోధనా కేంద్రాలు మాత్రమే కావు, అవి సమాన అవకాశాలను కల్పించే వేదికలు. గ్రామీణ, పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా సామాజిక అసమానతలను తగ్గించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఈ దిశగా ప్రభుత్వాలు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయాలి. ఉపాధ్యాయులకు తగిన శిక్షణ ఇవ్వడం, సాంకేతికతను విద్యలో భాగం చేయడం వంటి చర్యలు కూడా అవసరం. మౌలిక వసతుల కల్పన అనేది విద్యారంగంలో చేయాల్సిన అత్యంత ప్రధానమైన పెట్టుబడి. ఈ పెట్టుబడి పెట్టిన రోజున, ప్రభుత్వ పాఠశాలలు తమ పూర్వ వైభవాన్ని తిరిగి పొంది, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయి. ఇది కేవలం విద్యార్థుల భవిష్యత్తుకు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తుకు కూడా అత్యవసరం.

## ప్రైవేటు విద్యా సంస్థల్లో పేదలకు 25 శాతం ఉచిత సీట్లు ఇవ్వాలి

**బన్సీలాల్ పేట్, జూన్ 20 :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆశయాలు, లక్ష్యాలు నెరవేరడం లేదని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ (టీఆర్ఎల్డీ) రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ విమర్శించారు. శుక్రవారం కవాడిగూడ లోని టీఆర్ఎల్డీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర చట్టం ప్రకారం నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఇవ్వాల్సిన 25 శాతం సీట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. ఈ పథకాన్ని అమలు చేస్తే 9 లక్షల మంది పిల్లలకు మేలు జరుగుతుందన్నారు. ఈనెల 23న ఇందిరాపార్కు వద్ద ఈ అంశంపై దీక్ష చేపడుతున్నామని, దీక్షకు అన్ని పక్షాలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే ప్రారంభించాలని, నిరుద్యోగులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ స్కీం కు సిబిల్ స్కోర్ లింకు పెట్టవద్దన్నారు. నకిలీ విత్తనాలతో రైతులు ప్రతి ఏటా నష్టపోతున్నారని, వీరికి ఎకరానికి రూ.25 వేల చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. తెలంగాణ సోయి లేని మంత్రులను, కమిషన్ తీసుకొని బిల్లులు మంజూరీ ఇస్తున్న మంత్రులను మంత్రి వర్గం




నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రీయ లోక్ దళ్ మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు కపిలవాయి ఇందిరా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసిన అమరుల కుటుంబాలకు ఇప్పటి వరకు రూ.కోటి పరిహారం, ఉద్యోగం, ఫించన్, భూమి ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఉద్యమకారులను మరిచిపోవడం ప్రభుత్వానికి తగదన్నారు. ఉద్యమ పాటలతో ప్రజలను చైతన్య పరిచిన విమలక్క, మధుప్రియ, వందే మాతరం శ్రీనివాస్ లాంటి కళాకారులను మరిచిపోవడం సరికాదన్నారు. కీరవాణి, మంగ్లీ లను ప్రోత్సహించడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ సినిమాలను కాదని, స్మగ్లింగ్ ను ప్రేరేపించే సినిమాలకు అవార్డులు ఇవ్వడం విచారకరమన్నారు. సమావేశంలో నాయకులు కిన్నెర సిద్దార్థ, శాంతి, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, అజాజ్ అహ్మద్, విశాల్, మల్లేశ్, రంగయ్య పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
శనివారం 21 -06 - 2025

## అంగన్ వాడి భవనాల నిర్మాణానికి నిధుల మంజూరు

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ముధోల్/జూన్ 20/తెలంగాణ సేన న్యూస్.:** ముధోల్ / నియోజకవర్గంలో ఏడు అంగన్వాడి కేంద్రాలకు భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. ఒక్క భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయల నిధులు ఇవ్వన్నట్లు చెప్పారు. బైంసా మండలంలోని సుంక్లి, కుభీర్ మండల కేంద్రం లోని మొదటి అంగన్వాడి కేంద్రం, కుంటాల మండలంలోని లింబ కె, లోకేశ్వరం మండలంలోని రాజురా, తానూర్, బాసర, ముధోల్ మండల కేంద్రాల్లో అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి అంగన్వాడి కేంద్రాలు అద్దె గదుల్లో కొనసాగడం మూలంగా చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని సమస్యను దృష్టిలో ఉంచుకొని దశలవారీగా నిధులు మంజూరు చేయించనున్నట్లు చెప్పారు. ఏడు అంగన్వాడి కేంద్రాలకు 84 లక్షల రూపాయల నిధులు వచ్చాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.

## వాహనం ఢీకొని జింకకు గాయాలు

### ఫారెస్ట్ అధికారులకు అప్పగింత

### ముధోల్ ఎస్సై పెర్సిస్

**ముధోల్/జూన్ 20/తెలంగాణ సేన న్యూస్.:** గుర్తు తెలియని వాహనం ఢీకొని జింకకు గాయాలైన సంఘటన ముధోల్ మండల శివారులో జరిగింది. మండలంలోని జెటశంకర్ ఆలయ సమీపంలో ఓ జింక రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. గమనించిన రైతులు ఎస్సై బిట్ల పెర్సీస్ సమాచారం అందించారు. ఎస్సై పశు వైద్య అధికారి గణేష్ కు సమాచారం ఇవ్వడంతో వైద్యుడు ప్రథమ చికిత్స నిర్వహించి ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు.




## రాసాల మల్లయ్య ను పరామర్శించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 20. :** వాటి నుంచి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పోరాటాలు నడిపిన రసాల మల్లయ్యను బి ఆర్ ఎస్ నాయకులు పరామర్శించారు. శుక్రవారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో ఆయన గృహానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ వెంట నడిచినటు వంటి తెలంగాణ ఉద్యమకారుడు మల్లయ్య ను సీనియర్ ఉద్యమ నాయకులు మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చందుపట్ల రాజేశ్వరరావు , ఉద్యమకారుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లమాస రమేష్ గౌడ్, సీనియర్ ఉద్యమకారుడు మాజీ ఎంపీటీసీ బింగి జంగయ్య , సీనియర్ ఉద్యమకారుడు వెంకటాచారి తదితర లు పాల్గొన్నారు

## విద్యార్థులకు ప్రవేశాల గడువు పెంచాలంటూ వినతి.

**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ కాంసెన్సీ యూసుఫ్ గూడ బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు ముగియడంతో పేద ఎస్సీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్కు ఎంఆర్పీఎస్ నాయకులు నాగేష్, సాయికుమార్లు విన్నవించారు. గురువారం ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆదాయ, కుల ధ్రువీకరణాల పత్రాలు రావ డంలో జాప్యం జరిగిందన్నారు. గడువు ఈనెల 16న ముగియడంతో అర్హులైన పలువురు సరైన సమయంలో దరఖాస్తులు చేసుకోలేకపో యారని, 10రోజులపాటు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఘనంగా సహస్రనామార్చన సేవ



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్,జూన్ 20. :** స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో వెంకటేశ్వర స్వామికి సహస్రనామార్చన సేవ ఘనంగా నిర్వహించారు శుక్రవారం మనీ మయ శోభిత స్వర్ణ భరణాలతో పరిమళ భరిత పుష్పమాలతో శోభాయ మానంగా అలంకరించి వేయి నామాల వెంకటేశ్వరుడి కి సేవల అర్పించారు. జగదేక చక్రవర్తి అయినా పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వరుడి కి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న కచ్చి స్వర్ణా భరణాలతో పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి, నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అచ్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్త జనులు స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనం నిర్వహించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్త జనులు గోవింద నామ స్మరణములతో మేల తాళం మృదంగం మంగళ వాయిద్య ధ్వనుల మధ్య భక్తి గీతా ఆలాపనల తో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చెప్యాల రాజేశ్వర్ రావు జన్మదిన వేడుకలు

### జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం, మొక్కలు నాటే కార్యక్రమం





**తెలంగాణసేన :** బి ఆర్ ఎస్ నాయకుడు సిద్దిపేట జిల్లా గ్రీన్ ఇండియా చాలెంజ్ అధ్యక్షులు చెప్యాల రాజేశ్వర్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో హరిత సేన సభ్యుల ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయంలో మొక్కలు నాటి అనంతరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు, సినీ హీరో అనిల్ మొగిలి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు చెట్లు దోహదపడతాయని.ప్రతి ఒక్కరూ,మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు, ఈ సందర్భంగా చెప్యాల రాజేశ్వర్ అభిమానులు బారీ గజమాల తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కృషి చేస్తా

### రూ.17 కోట్ల హెచ్ఎండిఏ నిధులతో పలు పోచంపల్లి లో అభివృద్ధి పనులు

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 20. :** నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పోచంపల్లి పట్టణ ,మండలంలో రూ.17 కోట్ల హెచ్ఎండిఏ నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. శుక్రవారం మండలంలోని శివారెడ్డి గూడెం రూ 34 లక్షల, ఇంద్రియాల లో రూ. 55 లక్షలు, పెదరావులపల్లి లో రూ.60 లక్షల, కప్రాయి పల్లి రూ .60 లక్షలు, జూలూరు రూ. 90 లక్షలు పనులకు శంకుస్థాపన చేశారు. పోచంపల్లి మున్సిపల్ పరిదిలోని వివిద అభివృద్ది కార్యక్రమాలకు 7.90కోట్ల రూపాయలతో శంకుస్థాపనలు చేయగా, యంపిడీవో కార్యాలయంలో మండలంలోని గ్రామాలకు వివిద అభివృద్ది కార్యక్రమాలకు హెచ్ఎండిఏ ద్వారా మంజూరైన 9.10కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేశారు.

# అలుపెరగని పోరాట యోధుడు కర్రె పాండరి

### పార్థివ దేహం పై పూల మాలలు వేసి రెండు నిమిషాలు సంతాప సూచికం గా మౌనం

### విప్లవ జోహార్లు అర్పించిన సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ నాయకులు

### సాగు తాగు నీరు గంధ మల్ల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని పోరాటాలు చేసిన ఉద్యమకారుడు

### భౌతికంగా లేకపోవడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 20.** :అలుపెరుగని పోరాట యోధుడు కర్రే పాండరీ అని, సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు బేజాడి కుమార్ శ్లాఘించారు.శుక్రవారం యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో సిపిఐ ( ఎంఎల్ )న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు, కామ్రేడ్ కర్రె పాండరి( పాండన్న) పార్థివ దేహానికి విప్లవ జోహార్లు అర్పించారు. పూలమాలలు వేసి రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించారు. అనారోగ్యంతో జూన్ 19 (గురువారం )అమరులైన విషయాన్ని తెలుసుకున్న అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కామ్రేడ్ పాండరి 1978-79 నాటి ఉమ్మడి సీపీఐ ఎం.ఎల్ నుంచి ,తదనంతరం సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాలలో క్రియాశీలక పాత్రను పోషించాడు అని తెలిపారు.పార్టీ ఆలోచన విధానం వేలుగు లో కి తీసుకు వస్తూ,నిబద్ధత కలిగి ఆచరణతో కార్యకర్తగా, నాయకునిగా, నిజాయితీగా ప్రజా విముక్తి పోరాటంలో ముందుండి నడిచిన ఆదర్శవంతు డని ఘనంగా నివాళులర్పించారు.అమరుడు కామ్రేడ్ కటకం అంజన్న సారథ్యంలో సాగిన భూస్వామ్య విధానాలకు. వ్యతిరేకంగా ,దున్నే వారికే భూమి పోరాటాలు నడిపిన యోధుడు అని , గ్రామాలలో ప్రజలను వెంటాడుతున్న దొరలు , భూస్వాములకు, జీతగాళ్ల కు, జీతాలు, కూలీ రేట్లు పెంచాలని పోరాటాలు నిర్వహించారని అన్నారు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, భువనగిరి, ఆలేరు నియోజకవర్గంలో రైతులకు సాగు, తాగు నీరు కోసం గంధ మల్ల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని అనేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొనడం జరిగింది అని తెలిపారు.వివిధ రకాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగిన రైతాంగ,ప్రజా ఉద్యమాలలో కామ్రేడ్ పాండన్న ముందు వరుసలో ఉన్నాడని కొనియాడారు.

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం నర హంతక పాలన సాగిస్తున్నారు అని, పిడికెడు మంది గా ఉన్న బడా కార్పోరేట్ సంస్థలకు, సామ్రాజ్య వాదులకు దేశ సంపదను దోచి పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని బేజాడి కుమార్ ఆరోపించారు. దేశ సంపదను భావితరాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాల్సిన పాలకులు, దోచుక పోవడానికి,దేశానికి విద్రోహం తలపెట్టే ,దేశ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్న ప్రధానంగా అటవీ ఖనిజ సంపదను యదేచ్చగా కొల్లగొట్టు కు పోవడానికి గేట్లు ఎత్తి వేసారని ధ్వజమెత్తారు. ఆదివాసీలను, మావోయిస్టులను ప్రాణాలతో పట్టుకొని చిత్ర హింసలకు గురి చేసి దుర్మార్గంగా ఎన్ కౌంటర్ లని కథలు అల్లుతున్నారని , మావోయిస్టులైన , ప్రజలు ఎవరైనా, నేరం చేశారని తెలిస్తే చట్టబద్ధంగా అరెస్టు చేయకుండా,కోర్టులో హాజరు పరచకుండా కాల్చి చంపుతున్నారని , ప్రజాస్వామ్య,రాజ్యాంగ,చట్ట విరుద్ధమైన ఆలోచనని ప్రజాస్వామ్యవాదులు తిప్పి కొట్టాలన్నారు. ఇలాంటి దుర్మార్గమైన పాలనను కొనసాగిస్తున్న ఆర్ ఎస్ ఎస్,బీ జే పీ మోడీ ఉద్దేశ పూర్వకంగానే వ్యవహరిస్తుందని అన్నారు. కామ్రేడ్ పండరి భౌతికంగా మన మధ్యన లేకపోవడం ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమని అన్నారు. కామ్రేడ్ పాండన్న పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ప్రజా సంఘాల జిల్లా,డివిజన్ నాయకులు మామిడాల సోమయ్య, కల్లెపు అడివయ్య,పద్మ సుదర్శన్,చిర బోయిన రాజయ్య,వగ్గు మల్లయ్య, బర్మ బాబు,గడ్డం నాగరాజు, ఇక్కిరి శ్రీనివాస్,చిర బోయిన కొమురయ్య, ఇక్కిరి సిద్దులు,మోటే అంజయ్య, కొంగరి సాయిరాం,గడ్డం మంకయ్య,గడ్డం యాదగిరి,గోవింద్ పరమేశ్, కళ్లెం బాల్ నర్సయ్య, కారింగ్ ల స్వామి, కళ్లెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు సమస్య: యుద్ధమా? చర్చలా?

### – బహుళ కోణాల పై ఒక సామాజిక విశ్లేషణ

### వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్

### విశ్లేషణ 9848559863





**నిర్మల్/జూన్ 20/తెలంగాణ సేన న్యూ స్.:** భారతదేశ అంతర్గత భద్రతకు దశాబ్దాలుగా సవాలు విసురుతున్న మావోయిస్టు సమస్య, కేంద్ర ప్రభుత్వం అధికారికంగా "యుద్ధం" ప్రకటించి, వారిని అణచివేయాలని చూస్తుంటే, మరోవైపు కమ్యూనిస్టు పార్టీలు, మానవ హక్కుల సంఘాలు, పౌర హక్కుల సంస్థలు శాంతి చర్చలు, మానవ హక్కుల పరిరక్షణ ఆవశ్యకతను నొక్కి చెబుతున్నాయి. మావోయిస్టులను ఉగ్రవాదులుగా కాకుండా దేశ పౌరులుగా చూడాలని, శాంతి చర్చలపై కేంద్రం పునరాలోచన చేయాలని ప్రజల నుండి కూడా డిమాండ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఈ సంక్లిష్ట సమస్యను వివిధ కోణాల నుండి విశ్లేషించడం అత్యవసరం.

**ప్రభుత్వ వైఖరి: "యుద్ధం"దాని ఆవశ్యకత**

కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టులను "వామపక్ష తీవ్రవాదులు" (%వావట్-ౌఱఅస్త్ర జుఞ్‌తీవఎఱరం - ాఔజు%) గా పరిగణిస్తుందా..,? వీరిని దేశ అంతర్గత భద్రతకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ముప్పుగా భావిస్తుందా?. అనేది ప్రభుత్వ దృష్టిలో మావోయిస్టులు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోయడానికి అనే భావన, హింస ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని. వారు అమాయక ప్రజలను, భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం భావిస్తుంది. అయితే ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు వనరులు దోశ పెట్టేందుకే ఆపరేషన్ కగార్ చేస్తుందని అనే విమర్శలు కూడా లేకపోలేదు.ఆదివాసులను చిత్రహింసలు పెడుతూ, ఆదివాసుల హక్కులకు భంగం కలిగిస్తున్నారని మానవహక్కుల, పౌర హక్కు సంఘాలు కూడా ప్రభుత్వాలపై అగ్రహారం వ్యక్తం చేస్తున్న సందర్భాలు కూడా చూస్తున్నాం. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం వారిపై "అధికార యుద్ధం" ప్రకటించడంలో ప్రధాన లక్ష్యాలు:

హింసను అరికట్టడం: మావోయిస్టుల హింసాత్మక చర్యల ద్వారా సంభవించే ప్రాణ నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని నివారించడం.ప్రభుత్వ పాలనను పునరుద్ధరించడం మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ ఉనికిని, పాలనను బలోపేతం చేయడం.

**అభివృద్ధికి మార్గం సుగమం చేయడం:**

భద్రతా వాతావరణాన్ని మెరుగుపరిచి, ఆ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం.

ఈ వైఖరిలో, మావోయిస్టులను సాయుధ తిరుగుబాటుదారులుగా చూసి, వారిని సైనికపరంగా అణచివేయడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చని ప్రభుత్వం భావిస్తుంది. ఇటీవలి కాలంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాల కార్యకలాపాలు పెరిగాయి, దీనివల్ల మావోయిస్టుల కార్యకలాపాలు కొంతమేర తగ్గుముఖం పట్టాయి.

**శాంతి చర్చలు, మానవ హక్కులు:**

ప్రత్యామ్నాయ దృక్పథం

కమ్యూనిస్టు పార్టీలు, మానవ హక్కుల సంఘాలు, పౌర హక్కుల సంస్థలు మరియు ప్రజల నుండి వినిపిస్తున్న వాదనలు ప్రభుత్వ వైఖరికి భిన్నంగా ఉన్నాయి. వారి దృష్టిలో, మావోయిస్టు సమస్య కేవలం శాంతిభద్రతల సమస్య కాదు, అది లోతైన సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల ఫలితం. వారి వాదనలు ఇలా ఉన్నాయి:

**మావోయిస్టులు – దేశ పౌరులే:**

మావోయిస్టులను కేవలం "ఉగ్రవాదులు" గా కాకుండా, ప్రభుత్వ విధానాల వల్ల, వ్యవస్థీకృత దోపిడీ వల్ల అన్యాయానికి గురైన "దేశ పౌరులు"గా చూడాలి. వారికి న్యాయం అందించడంలో ప్రభుత్వం విఫలమవడమే ఈ తిరుగుబాటుకు కారణం. ఆలోచించాలి మూలకారణాల పరిష్కారం: భూ సంస్కరణల వైఫల్యం, అటవీ హక్కుల ఉల్లంఘన, గిరిజనుల నిర్వాసితులుగా మారడం, మౌలిక సదుపాయాల కొరత, అవినీతి వంటి సమస్యలను పరిష్కరించకుండా కేవలం సైనిక చర్యలతో శాంతిని స్థాపించలేం. శాంతి చర్చల ఆవశ్యకత: హింసతో హింసను అంతం చేయలేం. శాశ్వత శాంతికి ఏకైక మార్గం శాంతి చర్చలు. మావోయిస్టులతో నిస్వార్థంగా చర్చలు జరపడం ద్వారా వారి సమస్యలను అర్థం చేసుకుని, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించాలి. గతంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరిపిన అనుభవాలు ఉన్నాయి. మానవ హక్కుల పరిరక్షణ: "యుద్ధం" పేరుతో అమాయక ప్రజలు, గిరిజనుల మానవ హక్కులను ఉల్లంఘించవద్దు. ఎన్‌కౌంటర్లలో అమాయకుల మరణాలు, అక్రమ అరెస్టులు, చిత్రహింసలు వంటి ఆరోపణలు తరచుగా వినిపిస్తుంటాయి. ఇది ప్రజల్లో మరింత అవిశ్వాసాన్ని పెంచి, వారిని మావోయిస్టుల వైపు నెట్టే ప్రమాదం ఉంది. మానవ హక్కుల సంఘాలు పారదర్శకత, జవాబుదారీతనం డిమాండ్ చేస్తాయి. ఈ దృక్పథం, సమస్యకు సైనికపరమైన పరిష్కారం కంటే సామాజిక-రాజకీయ పరిష్కారాన్ని నొక్కి చెబుతుంది.

**మధ్యేమార్గం: సమగ్ర వ్యూహం అవసరం**

కేంద్ర ప్రభుత్వం "అధికార యుద్ధం" మరియు శాంతి చర్చల మధ్య సందిగ్ధత, రెండు వైపులా ఉన్న వాదనలలోనూ కొంత నిజం ఉంది. మావోయిస్టుల హింసాత్మక చర్యలు ఖండించదగినవే, ప్రజాస్వామ్యానికి అవి ఆమోదయోగ్యం కావు. అదే సమయంలో, వారు తిరుగుబాటుదారులుగా మారడానికి దారితీసిన మూలకారణాలను విస్మరించలేం. ఈ నేపథ్యంలో, సమస్యకు సమగ్రమైన పరిష్కారం కేవలం ఒక వైపు మాత్రమే ఆధారపడి ఉండదు.

**అది బహుముఖ వ్యూహం అయి ఉండాలి:**

సురక్షితమైన వాతావరణం కల్పించడం: మావోయిస్టుల హింసను అదుపులోకి తేవడానికి, ప్రజలకు భద్రత కల్పించడానికి భద్రతా బలగాల ఉనికి, కార్యకలాపాలు అవసరం. అయితే, ఈ ఆపరేషన్లు మానవ హక్కులను గౌరవిస్తూ, అమాయక ప్రజలకు ఎటువంటి హాని కలగకుండా చూడాలి. అభివృద్ధి, సంక్షేమం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో విద్య, వైద్యం, రోడ్లు, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలను వేగవంతం చేయాలి. ప్రభుత్వ పథకాలు అవినీతి రహితంగా, అర్హులైన వారికి నేరుగా అందేలా చూడాలి. గిరిజనుల భూమి, అటవీ హక్కులను రక్షించేందుకు ఆదివాసి చట్టాలను అమలు చేయాలి.

శాంతి చర్చలకు ద్వారాలు తెరవడం: ప్రభుత్వం, షరతులు లేకుండా కాకపోయినా, మావోయిస్టుల నుండి హింసను విడిచిపెట్టి చర్చలకు సిద్ధమైనప్పుడు, వారికి ఒక వేదికను కల్పించాలి. నిజమైన సమస్యలను చర్చించేందుకు, పరిష్కార మార్గాలను అన్వేషించాలి. చర్చల ప్రక్రియలో మధ్యవర్తుల పాత్ర కూడా కీలకం కావచ్చు.

పునరావాసం: లొంగిపోయిన మావోయిస్టులకు ఆకర్షణీయమైన పునరావాస ప్యాకేజీలు అందించి, వారిని తిరిగి సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి ప్రోత్సహించాలి. మావోయిస్టు సిద్ధాంతంలోని లోపాలను ప్రజలకు, అదే సమయంలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించాలి. ఇద్దరు మధ్య సమన్వయ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.ప్రజల్లో ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని పెంచాలి.

మావోయిస్టులను ఉగ్రవాదులుగా చూడాలా లేక దేశ పౌరులుగా చూడాలా అనే ప్రశ్న కేవలం భావోద్వేగపూరితమైనది కాదు, అది పరిష్కార మార్గాన్ని నిర్ణయించే కీలక ప్రశ్న. వారిని కేవలం ఉగ్రవాదులుగా చూస్తే, సైనికపరమైన అణచివేతే ఏకైక మార్గం అవుతుంది. అదే వారు నిర్లక్ష్యానికి గురైన పౌరులు అని గుర్తిస్తే, సమస్యకు సామాజిక, రాజకీయ పరిష్కారాలు అవసరం అవుతాయి.

ప్రజల డిమాండ్లు, మానవ హక్కుల సంఘాల విజ్ఞప్తులు కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. కేవలం సైనిక బలంతో సమస్యను పరిష్కరించడం కష్టం. హింసను అరికట్టడంతో పాటు, ప్రజలకు న్యాయం, అభివృద్ధి అందించినప్పుడే మావోయిస్టు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. తుపాకుల మోత ఆగి, సంభాషణల మార్గం తెరుచుకున్నప్పుడే ఈ ప్రాంతాల్లో నిజమైన శాంతి, పురోగతి సాధ్యమవుతుంది.

***ఈ వ్యాసం ఎవరికి వ్యతిరేకం కానీ అనుకూలం కాదు..! సమస్య పరిష్కారానికి ఓ ప్రయత్నం***

## కండక్టర్ ను అభినందించిన కంట్రోలర్ సామాజిక కార్యకర్త



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 20 :** పట్టణానికి చెందిన విద్యార్థి యానూశ్ శుక్రవారం భువనగిరి నుంచి నల్గొండ కు వెళ్ళే క్రమంలో నల్గొండ డిపో కు చెందిన సెమీ డీలక్స్ బస్ ఎక్కాడు. తను, సుమారు 50 వేల రూపాయలు విలువగల ఐఫోన్ ను సీట్లో మరిచిపోయి నల్గొండ లో బస్ దిగి వెళ్లిపోయాడు. అది గమనించిన కండక్టర్ సి. ఎస్. రెడ్డి ఐఫోన్ ను భద్రంగా దాచిపెట్టి భువనగిరి కి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ సమక్షంలో ఐఫోన్ ను యానుశ్ బంధువు అన్వర్ కు అందజేశారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్ సి.ఎస్ రెడ్డి ని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ ,భువనగిరి బస్ స్టేషన్ కంట్రోలర్ లింగయ్య లు అభినందించారు

## నువ్వుల రమేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి

**తెలంగాణసేన :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో సీనియర్ నాయకుడు నువ్వుల రమేష్ 65వ జన్మదినం సందర్భంగా శుక్రవారం యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో నువ్వుల రమేష్ కు శాలువాతో సత్కరించి వేములవాడ రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో శివ నాగేందర్, మోహన్, నాగరాజు, రమేష్ ,లంకలపల్లి శీను, మిట్ట విరేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ శుక్రవారం 356 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్ సంజయ్ గుప్తా, లయన్ మల్లేశం మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి రోజు ప్రభుత్వ దవాఖాన వద్ద ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమం లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని ఈ రోజు నుంచి వచ్చే 15 రోజుల వరకు కీర్తిశేషులు వర్ధం పెంటమ్మ చిత్తారి దంపతుల జ్ఞాపకార్థం విజయ షాపింగ్ మాల్ అధినేత లయన్ వర్ధం రాజు కుటుంబ సభ్యుల సౌజన్యంతో అల్పాహారం అందజేయడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్ నేతి శ్రీనివాస్, లయన్ దొంతుల సత్యనారాయణ,లయన్ డాక్టర్ కుమారస్వామి, క్రాంతి కిరణ్, డాక్టర్ కరణ్ తదితరులు పాల్గొన్నారు

## రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణసేన , యాదగిరిగుట్ట, :** యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం వారు మాట్లాడుతూ, వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని త్రిలోచన అష్టమి సందర్భంగా శివపార్వతులను పూజించడానికి అనుకూలమైన రోజు అని త్రిలోచన అంటే మూడు కన్నులు అని అర్థం ముక్కంటి చెవుడు కాబట్టి శివుని ఆరాధించడానికి అనుకూలమైన రోజు శివునిలో అర్ధ భాగం పార్వతి కాబట్టి శివుని అంతర్ముఖ మూడవ కన్ను పార్వతీదేవి అని నమ్మకం దేశంలోని చాలా ప్రాంతాల్లో జేష్ఠ మాసంలో బహుళపక్ష అష్టమి రోజున త్రిలోచన గౌరీవ్రతం ప్రలోచన పూజ జరుగుతుంటాయని అన్నారు, వేములవాడ రాజరాజేశ్వర స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి పాడిపంటలతో అందరూ బాగుండాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందని అన్నారు.

## బాల్య మిత్రుడు కుంభానికి ఆర్థిక సహాయం

అకాల మరణం పొందిన గుర్రం బిక్షపతి కూతుళ్ళ పెర రూ. 56 వేలు డిపాజిట్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 20.** : ఇటీవల అకాల మరణం పొందిన బాల్య మిత్రుడు గుర్రం బిక్షపతి కుటుంబానికి తన తోటి పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన బాల్య మిత్రుడి కూతుర్ల పేర రూ .56 వేలు డిపాజిట్ చేసి అండగా మేమున్నామంటూ ఓదార్చారు. జడ్పీహెచ్ఎస్ చందుపట్లలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన చందుపట్ల, బండ సోమవారం, వీరవెల్లి ,గౌస్ నగర్, చీమల కొండూరు గ్రామాలకు చెందిన బాల్యమిత్రులు తన కుటుంబాన్ని పరామర్శించి కుమార్తెల పేరు మీద సుకన్య సమృద్ధి యోజన అకౌంట్లో 56వేల రూపాయలను డిపాజిట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో ,నరసింహ ,బాలేశ్వర్, గౌరారెడ్డి ,దానయ్య, ఎల్లేశం పాల్గొన్నారు..

## నూతన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని సన్మానించిన ఆర్య వైశ్య సంఘం



**ఖమ్మం, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 20.** : నూతనంగా బాధ్యతలు స్వీకరించి న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వర రావు, చిన్ని కృష్ణా రావు అధ్యక్షులు, సోమా నరేష్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు తల్లాడ రమేష్ , మన్నెం కృష్ణ, కైలాసపు వేణుగోపాల్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు చలువాది నగేష్, కల్లూరు ఆర్యవైశ్య మండల అధ్యక్షులు, రైస్ మిల్ అసోసియేషన్ యలమర్తి కిరణ్ కలిసి, పూల బొకే శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి దాడిని కండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు




**తెలంగాణ సేన న్యూస్ :జూబ్లీహిల్స్ కాంసెన్ /** రహమత్ నగర్ డివిజన్ సిఎన్ రెడ్డ అనుచేతులతో కలిసి %+ఎవీజ% యూసఫ్ గూడ సర్కిల్-19 %ూవీజ% అధికారి బాలరాజు పట్ల దాడి చేసిన విషయమై, జిహెచ్ఎంసి అధికారి బాలరాజు సంఘటన పై సంఘీభావం తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులకు స్వేచ్ఛ లేకుండా పోతుందని ఈ రాష్ట్రంలో ప్రజా పాలన అంటూ అధికారులను ఇబ్బందుల కు గురిచేస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు.ఒక అధికారి తన ఆఫీస్ క్యాబిన్లో ఒంటరిగా చూసి అధికార పార్టీ అయిన సీ,ఎం, రెడ్డ్ కార్పొరేటర్ అనుచిత వ్యాఖ్యలతో తన అనుచరులతో దాడికి పాల్పడి,%ూవీజ% అధికారి బాలరాజును నీ అంతు చూస్తా అని సీ.ఎన్, రెడ్డి హెచ్చరించాడు. మరియు అధికార పార్టీ అయినా సి.ఎన్.రెడ్డి కార్పొరేటర్ ను తక్షణమే పోలీస్ అధికారులు అట్రాస్ సిటీ కేసు నమోదు చేసి అతని అదుపులోకి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్. చేస్తుంది.అరెస్టు చెయ్యకుంటే రైమత్ నగర్ డివిజన్లో భారీ ఎత్తున ఎమ్మార్పీఎస్ ఉద్యమ కార్యచరణ నిర్వహిస్తాం. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కాంసెన్సీ ఇంచార్జ్ రామకృష్ణ మాదిగ, మునిస్వామి, సాయి మాదిగ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ,మహేందర్ మాదిగ,కో ఇన్చార్జ్,పురుషోత్తం,చిన్న మాదిగ హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ జిల్లా సమీక్షా సమావేశానికి అధికారులు అప్రమత్తం

కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 20.:** రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు జిల్లా సమీక్షా సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. చైర్మన్ బక్కి .వెంకటయ్య ఐదు గురు సభ్యులు తెలంగాణ రాష్ట్ర కమీషన్ ఎస్సి ఎస్టి సమీక్ష సమావేశమున కు సంబంధిత శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. శుక్రవారం మినీ మీటింగ్ హాల్ లో తేది 21న కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరగబోయే సమీక్ష సమావేశమునకు వివిధ శాఖల జిల్లా అధికారులతో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ బక్కి. వెంకటయ్య చైర్మన్ 5 మంది సభ్యులు తెలంగాణ రాష్ట్ర కమీషన్ ఎస్సి , ఎస్టీ వారి సమీక్ష సమావేశమునకు సంబంధిత శాఖ అధికారులు సరైన జాబితా, పూర్తి సమాచారంతో రావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.వివిధ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ ద్వారా అమలు జరిగే పథకాల పై 2024-2025, 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబందించిన పూర్తి సమాచారం తయారు చేసుకొని సమావేశంకు సకాలంలో హాజరు కావాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.సమావేశంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్,

దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను దృష్టికి

సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 20.** : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు జిల్లాకు రానున్నందున దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల ను దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులు శుక్ర,శని, రెండు రోజుల పాటు, జిల్లాలో పర్యటించ నున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలు విన్నవించి , పరిష్కారం చేసుకోవాలని సూచించారు.. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు శనివారం ఉదయం పది గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని. ఎస్సీ ఎస్టీ అత్యాచారాల కేసులు, పరిహారం , ఎస్సీ ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు, కులాంతర వివాహం ప్రోత్సాహకాలు, మొదలగు విషయాలపై దరఖాస్తు చేసుకొని, సమస్యలు పరిష్కారం చేసుకొవాలని తెలిపారు.

## రానున్న ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం వికలాంగులకు సీట్లు కేటాయించాలి

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఘన సన్మానం లో

వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ధరణికోట నరసింహం



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 20.** : రానున్న ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం వికలాంగులకు సీట్లు కేటాయించాలని, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షు డు ధరణికోట నరసింహ డిమాండ్ చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగను వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో నరసింహ మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు వికలాంగులు పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు ఎన్నికలలో పోటీ చేసి రాజకీయ రంగంలో వికలాంగులు భాగస్వామ్యం కావాలని కోరారు.వికలాంగుల హక్కుల , ఆత్మాభిమానం కోసం, అధిక పెన్షన్ కోసం గత 17 సంవత్సరాలుగా పోరాడుతున్న మంద కృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం "పద్మశ్రీ "అవార్డును ప్రకటించడంతో, హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో జిల్లా నాయకులు అనంతుల ఎల్లారెడ్డి , సింగం కరుణాకర్, సింగారం రమేష్, ఎర్ర వీరయ్య,లోడి ధనుంజయ,మచ్చ ఉపేందర్, ఇంజ పద్మ, కాటేపల్లి రజిత, పాక నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# సబ్బని వెంకట్ పుట్టినరోజు ప్రత్యేక ఇంటర్వ్యూ:

# నిరాడంబర వేడుకలు, ప్రజా సమస్యలపై స్పందన




**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది, జూన్ 20:** హుజురాబాద్ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో సుపరిచితులైన నాయకుడు, సామాజిక సేవకుడు సబ్బని వెంకట్ నేడు తమ పుట్టినరోజును నిరాడంబరంగా జరుపుకుంటున్నారు. గత 2-3 సంవత్సరాలుగా ఆయన అనుచరులు జూన్ 21న రక్తదాన, వైద్య శిబిరాలతో పాటు హోర్డింగులు, వాల్ పోస్టర్లతో నియోజకవర్గాన్ని నింపేసేవారు. అయితే ఈ సంవత్సరం ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించకుండా ఉండటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో సబ్బని వెంకట్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించి, ఈ నిరాడంబరతకు కారణంతో పాటు నియోజకవర్గ సమస్యలపై ఆయన అభిప్రాయాలను తెలుసుకున్నాం.

1. ఈసారి మీ పుట్టినరోజున ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకపోవడానికి కారణం ఏమిటి?

గత సంవత్సరం కూడా నా పుట్టినరోజున ఎలాంటి కార్యక్రమాలు చేయకూడదనే నిర్ణయించుకున్నాను. వందల యూనిట్ల రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్‌కు ఇవ్వడం ద్వారా, అది వారి నిబంధనల ప్రకారం పంపిణీ చేయబడుతుంది. కానీ ప్రతిరోజు ఎక్కడో ఒకచోట అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ఎలాంటి శ్రమ లేకుండా రక్తం అందిస్తే బాగుంటుంది అనే ఆలోచనతో వాట్సాప్ ద్వారా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి సేవలందిస్తున్నాం. నా నిర్ణయం మేరకు, నా తమ్ముళ్లు, అనుచరులు ఈసారి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు. నేను, నా బృందం పుల్వామా ఉగ్రవాద దాడికి నిరసనగా హుజురాబాద్ నియోజకవర్గంలోని బాధితుల కుటుంబాలకు మద్దతుగా కొవ్వొత్తుల ప్రదర్శన చేయాలనుకున్నాం, కానీ ఉద్యోగరీత్యా నేను అందుబాటులో లేను. ఒక నాయకుడిగా జవాబుదారీతనంతో దాడికి నిరసనగా, బాధ్యతగా హోర్డింగ్‌లు, ఇతర ఆడంబరాలకు తావివ్వద్దని నేనే నా అనుచరులకు చెప్పాను.

2. అగ్నిప్రమాద సంఘటన సహాయం తర్వాత, క్రీడల నిర్వహణ, ఇతర సేవా కార్యక్రమాల ద్వారా రాజకీయ రంగప్రవేశం చేసి పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నికల్లో పోటీ చేస్తారని అందరూ భావించారు. పోటీ చేయకపోవడానికి కారణం?

అది అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదం. బాధితులకు అండగా ఉండాలని నిర్ణయించుకుని తోటి మనిషిగా స్పందించాను. సహాయం చేస్తానని మాట ఇచ్చాను. ఇచ్చిన మాట ప్రకారం చెప్పిన సమయానికి వచ్చి సహాయం చేశాను. క్రీడల నిర్వాహకులు నా నుంచి సహాయం ఆశించారు, నేను సహాయం చేశాను. దానితో వారు గౌరవంగా నాకు అతిథి హోదా ఇచ్చారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి వారికి కష్టం, అవసరం వస్తే తోడుగా నిలబడ్డాను. రాజకీయ రంగప్రవేశానికి నేను చేసే సేవ కార్యక్రమాలకు సంబంధం లేదు. పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నికల్లో నేను పోటీ చేయాలని అనుకోలేదు. పట్టభద్రుల శాసనమండలి సభ్యత్వం అనేది 40 నియోజకవర్గాల నిరుద్యోగుల సమస్యలు, ఉపాధి అవకాశాలపై, ప్రభుత్వంతో సమన్వయంతో కూడుకున్న అతిపెద్ద బాధ్యత. అవకాశం వచ్చినా కూడా, నా దృష్టి అంతా హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి మీద ఉంది కాబట్టి తప్పుకోవాల్సి వచ్చింది.

3. నియోజకవర్గ శాసనసభ్యుడు కాకుండా మీరు వైద్య సహాయం అభ్యర్థించిన వారికి సహాయ పత్రాలు (%ూాజ%) ఇస్తున్నారు. అనధికార శాసనసభ్యుడు అవుదామని అనుకుంటున్నారా?సహాయం కోరేవారు, పరిచయం ఉన్నవారి ద్వారా నన్ను చేరుకున్నప్పుడు వారి అత్యవసర పరిస్థితి దృష్ట్యా సహాయం చేస్తున్నాను. వేరే వారి స్థానం భర్తీ చేయాలని కాదు. సహాయ పత్రాలు ఇచ్చినంత మాత్రాన శాసనసభలో అడుగు పెట్టలేను కదా! నాయకుడు అనేవాడు నమ్మి ఓటు వేసిన ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల మీద దృష్టి పెడితే వారి మీదనే ప్రజలు విశ్వాసం చూపుతారు. మా లాంటి వారి దగ్గరికి రారు.

4. ప్రజా సమస్యల మీద మాట్లాడే వెంకట్ హుజురాబాద్‌లో పెట్టబోయే డంపింగ్ యార్డు మీద ఎందుకు మాట్లాడట్లేదు?

ప్రభుత్వం ప్రజాభిష్టం మేరకు నడుచుకుంటామని అధికారంలోకి వచ్చింది. ఇక్కడ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది ఎవరు? అధికార పార్టీ నాయకులు, ఇప్పుడున్న శాసనసభ్యులు. వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తేనే కదా సమస్య పరిష్కారం అవుతుంది. డంపింగ్ యార్డు స్థాపన నిర్ణయం జరిగిపోయింది. వేరే నియోజకవర్గంలో పెట్టవలసినది, అక్కడ నాయకుల ప్రోద్బలంతో ఇక్కడికి వచ్చింది. కారణం అక్కడ బలమైన రాజకీయ నాయకత్వం ఉంది. ఇక్కడ లేదు! శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి ఈ సమస్య మీద అఖిలపక్షం ఏర్పాటు చేస్తే నేను తప్పకుండా పాల్గొంటాను. లేదా నిరాహార దీక్ష ఉద్యమం చేద్దాం అంటే నేను తప్పకుండా నా మద్దతు తెలుపుతాను. నాతో పాటు కొన్ని వందల మందిని తీసుకుని వస్తాను. తనతో పాటు నేను శిబిరంలో కూర్చుంటాను.

5. జమ్మికుంట కేంద్రంగా ఏప్రిల్ నెలలో నిర్వహించాల్సిన ఉద్యోగ మేళాను, నిర్వహించకపోవడానికి కారణం?

ఏప్రిల్ నెలలో శాసనమండలి సభ్యుల ఎన్నికల నియమావళి సందర్భంగా నిర్వహించలేకపోయాం. జూన్ నెలలో నిర్వహిద్దామని ప్రణాళికలు రూపొందించుకున్నాం. కానీ ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం బట్టి పరిశ్రమలో నెలకొన్న స్తబ్దత కారణంగా మేము ముందు అనుకున్న ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గాయి, మరియు కొన్ని కంపెనీలు వారి ఆదాయం తగ్గడం, వ్యాపారం లేకపోవడం వలన వివిధ కంపెనీలలో కూడా సాంకేతిక ఉద్యోగాలు అందుబాటులో లేవు. అందుచేత కొంత ఆలస్యం అవుతుంది. కానీ ఇచ్చిన మాట ప్రకారం తప్పకుండా త్వరలోనే నిర్వహిస్తాం.

6. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ప్రభావం ఉంటుందని ప్రధాన పార్టీలు, అభ్యర్థులు ఆలోచిస్తున్నారని వినికిడి. వారు మిమ్మల్ని సంప్రదిస్తే మీ మద్దతు కోరితే ఇస్తారా? ప్రస్తుతానికి నేను ఏ రాజకీయ పార్టీలో లేను కాబట్టి ఫలానా పార్టీకి నా మద్దతు ఇస్తాను అని చెప్పలేను. కాని అన్ని పార్టీల్లో నా మద్దతుదారులు, శ్రేయోభిలాషులు ఉన్నారు. వాళ్లందరికీ టికెట్ తెచ్చుకునే సత్తా మరియు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. పార్టీలు ఏవైనా వారికి వ్యక్తిగతంగా మంచి పేరు, ప్రజా సేవలో ఉన్నారు కాబట్టి వారికి నా మద్దతు ఖచ్చితంగా ఉంటుంది. వారు గెలుస్తారు కూడా! వారంతా భవిష్యత్తులో నాతో పాటు హుజురాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారు.

## కామ్రేడ్ వేముల మహేందర్ నాలుగవ వర్ధంతిని జయప్రదం చేయండి

సిపిఎం మండల కార్యదర్శి జిల్లా కమిటీ

సభ్యులు సిరిపంగి స్వామి




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 20.** : మూడు దశాబ్దాలకు పైగా ఎన్నో పోరాటాలతో అన్ని వర్గాల ప్రజల ఆదర అభిమానాలను చూరగొన్న కమ్యూనిస్టు యోధుడు వేముల మహేందర్ అని సిపిఎం మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యుడు సర్పంచి స్వామి కొనియాడారు. జూన్ 21 శనివారం ఆయన నాలుగో వర్ధంతిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.చిన్న తనంలోనే పులిగిల్ల గ్రామంలో విస్తరించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వానికి ఆకర్షితుడై గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకునిగా ప్రజల మనిషిగా పేరుందారని కొనియాడారు.నాటి గ్రామ సర్పంచ్ గా ఉన్న కామ్రేడ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి గమనించి పార్టీలో ఓ మంచి నాయకుడిగా తయారుచేయాలని భావించి, కామ్రేడ్ వేముల మహేందర్ నిరంతరం ప్రోత్సహించారు అని తెలిపారు. పార్టీ సమావేశాలకు వివిధ గ్రామాలకు వెళ్లే సందర్భంలో కామ్రేడ్ మహేందర్ ను లక్ష్మారెడ్డి వెంట తీసుకు వెళ్లేవాడని, ఆ క్రమంలోని పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా పని చేయాలని సంకల్పం ఏర్పడినట్లు పేర్కొన్నారు. వివాహానంతరం పార్టీ అప్పటి రామన్నపేట డివిజన్ కార్యదర్శి గా ఉన్న కామ్రేడ్ చెరుపల్లి సీతారాములు డివిజన్ నాయకులుగా ఉన్న కొమ్మిడి లక్ష్మారెడ్డి,చెర్క జగన్నాథం ప్రోద్బలంతో పులిగిల్ల నుంచి వలిగొండ కు తన నివాసాన్ని మార్చినట్లు తెలిపారు.వలిగొండ మండల కేంద్రంలో ఒక సైకిల్ టెక్స్ ను నిర్వహిస్తూ పార్టీ కార్యకర్తగా పూర్తిస్థాయిలో సేవలందించాడని అన్నారు. మండలాల వ్యవస్థ ఏర్పడిన తొలినాళ్లలో పార్టీ మొదటి మండల కార్యదర్శి గా ఎన్నికయ్యారు అని ,రామన్నపేట సిఐటియు డివిజన్ కార్యదర్శి గా,వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడిగా పని చేశారు అని వివరించారు.2003 లో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా కెవిపిఎస్ మొదటి మహాసభలో కార్యదర్శిగా ,అదే సమయంలో పులిగిల్ల,సుంకిషాల గ్రామాల మండల ప్రాదేశిక ఎన్నికల్లో పోటీచేసి ఎంపీటీసీ సభ్యులుగా,మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు అని అన్నారు. ఒకవైపు మండల పరిషత్ ఉపాధ్యక్షునిగా మరొక వైపు పార్టీ మండల కార్యదర్శి గా ప్రజా పోరాటాలు ఉధృతం చేసి మండల వ్యాప్తంగా నెలకొన్న అనేక ప్రజా సమస్యలను మండల పరిషత్ వేదికగా మలిచి నిరంతరం సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారం కోసం పాలకులు,అధికారులతో నిరంతరం పాటుపడేవాడన్నారు.

2006లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లో వలిగొండ నుండి జెడ్పీటీసీ గా పోటీ చేసి అప్పటి అధికార కాంగ్రెస్,ప్రతిపక్ష టిఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థిపై కేవలం 142 ఓట్ల తేడాతో ఓటమి చెందారు అని ఓటమిని లెక్కచేయకుండా ప్రజా పోరాటాలను కూలీ, భూమి పోరాటాలను మరింత తీవ్రతరం చేశారు అని వివరించారు. 2008లో నియోజక వర్గవర్గాల పునర్విభజనలో వలిగొండ మండలం రామన్నపేట నుండి విడిపోయి భువనగిరి లో కలిసిన సందర్భంలో పార్టీ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులుగా,వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులుగా,పనిచేశాడు 2017లో జిల్లా విభజన తర్వాత సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికై జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో కూలీ పోరాటాన్ని,పేదల ఇండ్లు,ఇండ్ల స్థలాల సమస్యలపై పనిచేస్తూ సుమారు 33 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏ మాత్రం మచ్చ లేకుండా నీతి,నిజాయితీనే శ్వాసగా నిరంతరం ప్రజల కోసమే జీవించాడు ఆయన లేని లోటు మండల వ్యాప్తంగా పేద ప్రజలకు,కూలీలకు,సిపిఎం వలిగొండ మండల ఉద్యమానికి,జిల్లా ఉద్యమానికి తీరని నష్టం, ఆయన ఆదర్శాలను ప్రజల పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని,నీతి,నిజాయితీ నిబద్ధతను ముందుకు కొనసాగించడమే 4 వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళి అర్పించాలి అన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**కొత్తగూడ తెలంగాణ సేన** : గంగారం మండల కాంగ్రెస్ పార్టీ యుత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్ గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు తేది: 20.06.2025 నాడు గంగారం మండలంలోని బావురుగోండ గ్రామంలో ఇటీవల మంజూరు అయిన వజ్జ అమల వీరస్వామి ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం నిర్వహించి ఇంటి నిర్మాణం కోసం ముగ్గులు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ ముడిగ పోతాయ్య,వజ్జ సారయ్య,ఈసం సమ్మయ్య మెడ వినోద ఈసం శ్యామల గంగారం మండల కాంగ్రెస్ పార్టీ యుత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్ మాజీ వైస్ యంపిపి ముడిగ వీరభద్ర పోతయ్య, మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య గ్రామ కమిటీ యుత్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## మా ఇల్లు ఇందిరమ్మ ఇల్లు..



**గంగారం తెలంగాణ సేన.** :గంగారం మండలంలోని పూనుగొండ్ల లో పెనక లక్ష్మి కి మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుకా పురుషోత్తం ..ఈ కార్యక్రమంలో లక్ష్మీ మాట్లాడుతూ.. గడిచిన 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం మాకు ఏ ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వలేదు పది ఏండ్లు కాలయాపన చేసి మోసం చేసిన ఘనత వారికే చెందుతుంది ఆనాడైనా ఏనాడైనా బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, మంత్రి సీతక్కకు గృహ నిర్మాణ , రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి గంగారం మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు గ్రామ కమిటీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు

## మంత్రి సీతక్క సూచనల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ




**కొత్తగూడ తెలంగాణ సేన..** : మండలంలోని గుండంపల్లికి చెందిన లక్కాకుల చిలకమ్మ డబ్ల్యు. ముత్తయ్య గత కొన్ని నెలల క్రితం యాక్సిడెంట్ ( రోడ్డు ప్రమాదం ) లో మెరుగైన చికిత్స కోసం ఆర్థికంగా చాలా నష్టపోయారు వీరి బాధను చూసి చలించిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ మంత్రి సీతక్క గారికి తెలుపగా వారి చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ఒక లక్ష రూపాయలు లబ్ధిదారునికి నిధులు విడుదల చేశారు దీనికి సంబంధించిన చెక్కును కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య చల్ల నారాయణరెడ్డి రాష్ట్ర నాయకులు, సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు.బిట్ల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి.బోడ ఈరియా నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు. సోలేం వెంకన్న మండల నాయకులు. తదితరులు పాల్గొన్నారు

## హుజురాబాద్ కు ఏటీసి సెంటర్ మంజూరు..

విద్యా వ్యవస్థలో సరికొత్త అధ్యయనం.

ఫలించిన ప్రణవ్ కృషి.


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ప్రణవ్.

**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 20:** నియోజకవర్గానికి ప్రభుత్వం ఏటిసి(అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్) మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.తమ ప్రభుత్వం విద్యారంగంపై అధిక దృష్టి వహిస్తుందని,ఈ సెంటర్ మంజూరు కావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ, యువకులకు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీయడానికి,ఉద్యోగ కల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.గతంలో ఎన్నికల సమయంలో యువత భవిష్యత్ కు సంబంధించి దృష్టిసారిస్తానని నిరుద్యోగ యువతి,యువకులకు అండగా ఉంటానని అన్నారు.

## రైతుల సేవలో...యువ నాయకుడు మద్దుల ప్రశాంత్

సొంత ఖర్చులతో మొరంతో రహదారి ఏర్పాటు

**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 21:** ఆరుగాలం కష్టపడి శ్రమించే రైతన్నలు ప్రతినిత్యం పంట పొలాలకు వెళ్లేందుకు బురదమయమైన మార్గము గుండా వెళుతుండడంతో వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ ముందడుగు వేశాడు.. వీణవంక మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామం నుండి మామిడి తోటకు వెళ్లే రహదారి తో పాటు ఆ మార్గంలో ఉన్న పొలాలకు ప్రతినిత్యం రైతులు వెళుతూ ఉంటారు.ఈ వర్షాకాలంలో ఆ రహదారి బురద మయంగా మారి ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయని ముందు చూపుతో ప్రశాంత్ తన సొంత ఖర్చులతో దాదాపు 150 ట్రిప్పుల మొరం పోయించి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తన వంతు సహాయంగా రహదారి ఏర్పాటు చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు రైతులు ప్రశాంత్ సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు దాసరపు లక్ష్మణ్, వెంకట్ రెడ్డి ,సమ్మిరెడ్డి ,కోమల్ రెడ్డి , సంపత్ ,రాజిరెడ్డి , కుమార్ ,కొండల్ రెడ్డి ,గ్రామ రైతులు పాల్గొన్నారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 21 -06 - 2025

# అణగారిన వర్గాలకు ఆత్మ గౌరవాన్ని ఇచ్చిన మహత్తర పోరాటం

- ధర్పల్లి సాయికుమార్



ప్రజాయుద్ధంలో
ఛిద్రమైన
మీ శరీరాలను చూసి
మేం ఎక్కెక్కి ఏడుస్తుంటే
మా కన్నీళ్ళకు
మీరుజి
కర్తవ్యాన్ని
గుర్తుచేస్తున్నారు..

ఆశయాలను మోసేందుకు
నాలుగు భుజాలకు
మీ బాధ్యత బరువైనప్పుడు
చితిమంటల మీద
మీరుజి
చితాభస్మాన్నిజి
నాలుగు పిడికిళ్ళకు
పంచిపోతున్నారు

ఉద్యమాలు
మాకు బరువై
పిరికితనం
ఆవహించినప్పుడల్లా
ఎదురుకాల్పుల్లో
ఒరిగిపోతు
మీరుజి
మాలో ధైర్యాన్ని
నూరిపోస్తున్నారు..

అణగారిన వర్గాలకు
ఆత్మగౌరవాన్నిచ్చిన
ఈ మహత్తర పోరాటానికి
మీరు..
మరణ వాగ్మూలం
రాసిచ్చి వెళ్తున్నారు...

చరిత్రకు
నెత్తుటితోజి
సంతకం చేసి
ప్రజలు అజేయులని
పోరాటాన్ని
ప్రజలచేతుల్లో పెడుతు
ఒక్కొక్కరు విగతజీవులుగా
మా పొత్తిళ్లకు చేరి
మీరుజి
మమ్ములను
ఓదార్చుతున్నారు..

# గ్రామంలో బస్సు సౌకర్యం రేషన్ షాప్ ఏర్పాటు చేస్తాం



**కొత్తగూడ తెలంగాణ సేన** :తాటివారివేంపల్లి మంత్రి వర్యులు డా,, అనసూయ సీతక్క ఆదేశాల మేరకు గ్రామ ప్రజల పిలుపు మేరకు తాటివారివేంపల్లి గ్రామంలో పర్యటించిన మండల కాంగ్రెస్ పార్టీ కమిటి గ్రామంలో ఉన్న సమస్యలు 1. గ్రామానికి బస్సు సౌకర్యం 2. మాసంపల్లి నుండి భీముని పాదాం వరకు రోడ్డు సౌకర్యం 3. తాటివారివేంపల్లి నుండి ఊట్ల వరకు రోడ్డు సౌకర్యం 4. తాటివారివేంపల్లి గ్రామంలో రేషన్ షాప్ లేక గ్రామ ప్రజలు పక్క గ్రామానికి వెళ్లి రేషన్ బియ్యం తీసుకోవడం ఇబ్బందిగా ఉందని మా గ్రామంలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని మండల పార్టీకి తెలియజేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య గారు ఈ సమస్యలు మంత్రివర్యులు సీతక్క కి తెలియజేసి ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని అన్నారు. గ్రామ మహిళలు మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వం మా గ్రామానికి మంత్రి వర్యులు డా,, అనసూయ సీతక్క ఆశించిన మేరకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అని గ్రామ మహిళలు, సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, కొత్తగూడ, గంగారాం మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీను, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ బానోత్ రూప్సింగ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి, వైస్ ఎంపిపి కాడబోయిన జంపయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొలం వెంకన్న, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్న ప్రభుత్వాలు




**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన జూన్ 20::** దేశంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతూ, రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని అఖిలభారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కెచ్చల రంగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) మహబూబాబాద్ జిల్లా ప్రథమ మహాసభ లైన్స్ క్లబ్ లో. జిల్లా అధ్యక్షులు పూనెం ప్రభాకర్, ఉడుగుల రాములు అధ్యక్షతన కామ్రేడ్ భోగా శ్రీరాములు (మాధవన్న) నగర్ లో మహాసభ జరిగింది. సభ ప్రారంభానికి ముందు జెండా పూనెం ప్రభాకర్ ఆవిష్కరణ చేయగా రైతాంగ అమరవీరులను స్మరిస్తూ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టాగ మహాసభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఈ, మహాసభకు, ముఖ్యఅతిథిగా విచ్చేసిన కెచ్చల రంగయ్య అఖిలభారత ఐక్య రైతు సంఘం ప్రణాళిక- నిబంధనవళి ముసాయిదాను వివరిస్తూ దేశంలో పాలకులు కార్పొరేట్, పెట్టుబడిదారుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి వ్యవసాయ రంగంలో రైతు వ్యతిరేక సంస్కరణలు తీసుకువస్తున్నారని మండిపడ్డారు. దేశంలో మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ముందు మోకరిల్లి దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నాడన్నారు. పాలకులెందరు మారిన రైతాంగం బాధలు మాత్రం మారటం లేదన్నారు.ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడంతో పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలై ఆర్థిక సంక్షోభంలో,కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు దేశానికి రైతులు వెన్నుముక అంటూనే వెన్నుపోటు,పొడుస్తున్నారన్నారు. ప్రభుత్వాలకు రైతుల పట్ల, వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వ్యవసాయ రంగంలో ఎం.ఎస్. స్వామినాథన్ కమిషన్ సూచించిన సిఫారస్ లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే దేశంలో ,రాష్ట్రంలో రైతాంగాన్ని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాలను,హెచ్చరించారు. సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చంద్రన్న మహాసభలను ప్రారంభిస్తూ దేశంలో,రైతాంగం,ఎదుర్కొంటున్న సమస్యలను పాలకవర్గాలు పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. ఢిల్లీలో రైతాంగం 13 నెలలు పోరాటం,చేసి,మహాబలవంతుడు అని చెప్పబడుతున్న మోడీ మెడను వచ్చారని మనస్ఫూర్తితో నేడు దేశ వ్యాప్త రైతాంగం ఉద్యమాల్లో ముందుండాలని అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముంజంపల్లి వీరన్న ఉమ, గాని సత్యం సహర్ద సందేశాలు ఇచ్చారు. జిల్లాలోని 10 మండలాల నుండి ఎంపిక చేసిన ప్రతినిధులు హాజరయ్యారు. జక్కుల యాకయ్య ఈక బిక్షం బొమ్మగాని ఎల్లయ్య ఆవుల కట్టయ్య, కుమ్మనబోయిన వెంకటప్ప కావటి రమేష్, కంగాల పాపయ్య ముద్రబోయిన కొమ్మాలు పాపయ్య మంగ్య శ్రీను రామ్ చందర్ కొమరుమల్లు వెంకటయ్య పాల్గొన్నారు

# లో బీపీ ఉందా..? అందుకు కారణాలు ఏమిటి, దాని లక్షణాలు, ఏ ఆహారం తినాలో తెలుసుకోండి..!

ప్రస్తుతం చాలా మందికి హైబీపీ వస్తున్న విషయం విదితమే. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే కొందరు లో బీపీతో కూడా బాధ పడుతుంటారు. లో బీపీ సమస్య ఉంటే కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరికి మాత్రం పలు లక్షణాలు కనిపిస్తుంటాయి. లో బీపీ సమస్య వచ్చేందుకు కూడా కొన్ని కారణాలు ఉంటాయి. అయితే లక్షణాలు లేకుండా లోబీపీ ఉంటే పెద్దగా ఆందోళన చెందాల్సిన పనిలేదని, కానీ లక్షణాలతో లో బీపీ ఉంటే మాత్రం కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. డీహైడ్రేషన్ బారిన పడిన వారిలో సహజంగానే లో బీపీ వస్తుంటుంది. శరీరంలోని ద్రవాలు వేడి లేదా పలు ఇతర కారణాల వల్ల త్వరగా ఖర్చవుతాయి. దీంతో ఎలక్ట్రోలైట్స్ అసమతుల్యత ఏర్పడుతుంది. ఫలితంగా డీ హైడ్రేషన్ బారిన పడతారు. ఇలాంటి సమయాల్లో లో బీపీ వస్తే మాత్రం చాలా ప్రమాదమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**కారణాలు ఇవే..**

కొందరు రోజంతా ఎలాంటి పనిచేయకుండా బద్దకంగా ఉంటారు. లేదా నిరంతరం కంప్యూటర్ ఎదుట కూర్చుని పనిచేస్తూ ఎలాంటి వ్యాయామం కూడా చేయరు. అలాగే నిద్ర కూడా ఎక్కువగా పోతుంటారు. అతిగా నిద్రిస్తుంటారు. దీంతో శరీర హృదయ సంబంధ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. రక్త సరఫరా సరిగ్గా ఉండదు. ఇది లో బీపీకి దారి తీస్తుంది. గర్భంతో ఉన్న మహిళలు కూడా కొన్ని సార్లు లోబీపీ బారిన పడే అవకాశాలు ఉంటాయి.




గర్భంతో ఉన్న సమయంలో మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత కొన్ని సార్లు ఏర్పడుతుంది. దీంతో రక్త నాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల బీపీ తగ్గుతుంది. అయితే ఎలాంటి లక్షణాలు లేకుండా లో బీపీ ఉంటే కంగారు పడాల్సిన పనిలేదు. కానీ ఏవైనా లక్షణాలు ఉంటే మాత్రం కచ్చితంగా డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది.

**లక్షణాలు..**

వయస్సు మీద పడడం, గుండె సంబంధిత సమస్యలు ఉండడం, గుండె సాధారణం కన్నా తక్కువ వేగంగా కొట్టుకోవడం, హార్ట్ ఫెయిల్యూర్ అవడం, థైరాయిడ్ సమస్యలు, షుగర్ లెవల్స్ పడిపోవడం, పోషకాహార లోపం వంటి కారణాల వల్ల కూడా లోబీపీ వస్తుంది. లోబీపీ వచ్చిన.పుడు కొందరిలో లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో లక్షణాలు కనిపిస్తాయి. లో బీపీ ఉన్నవారిలో తల తిరిగినట్లు అనిపిస్తుంది. కొందరికి స్పృహ కోల్పోతున్నట్లు అవుతుంది. కంటి చూపు మసకగా మారుతుంది. తీవ్రమైన అలసట, నీరసం వస్తాయి. వికారంగా ఉంటుంది. చేసే పనిమీద ధ్యాస పెట్టడం కష్టంగా మారుతుంది. ఆందోళన, కంగారు ఉంటాయి. శరీరం చల్లగా మారుతుంది. పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తూ బీపీ తక్కువగా ఉంటే మాత్రం కచ్చితంగా చికిత్సను తీసుకోవాల్సి ఉంటుంది.

**తీసుకోవాల్సిన ఆహారం..**

లో బీపీ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడాలి. అలాగే పలు రకాల ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కూడా ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. హైబీపీ మాదిరిగా లోబీపీ మరీ అత్యంత ప్రమాదకరం ఏమీ కాకపోయినా లక్షణాలు తరచూ కనిపిస్తుంటే మాత్రం అశ్రద్ధ చేయకూడదు. ఇక లో బీపీ ఉన్నవారు సోడియం ఉండే ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా కాస్త ఉప్పు వేసి వేయించిన పల్లీలు, బాదంపప్పు, వాల్ నట్స్, జీడిపప్పు వంటివి తినాలి. అలాగే ఊరగాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. సముద్రపు ఉప్పు లేదా హిమాలయన్ సాల్ట్‌ను ఉపయోగించాలి. నీళ్లను ఎక్కువగా తాగుతుండాలి. ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉండే కొబ్బరి నీళ్లను సేవించాలి. పండ్ల రసాలను తాగుతున్నా ఫలితం ఉంటుంది. మోతాదులో టీ, కాఫీలను తాగవచ్చు. డార్క్ చాకొలెట్‌లను తింటే వాటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ బీపీని కంట్రోల్ చేస్తాయి. ఇలా లో బీపీ ఉన్నవారు పలు జాగ్రత్తలను పాటిస్తే ఈ సమస్య నుంచి సురక్షితంగా ఉండవచ్చు.


# పరిధి దాటని తెలుగు కవిత




నేటి తెలుగు కవిత్వాన్ని ఐదారు దశాబ్దాల కిందటి కవిత్వంతో పోల్చి చూస్తే, అందులో చెప్పుకోదగిన పరిణతి ఏర్పడిందన్నది వాస్తవమే. అయితే, దానికి కారణం చాలావరకు కాలానుగతమైనదే అని చెప్పాలి. సంప్రదాయ రచనారీతి నుంచి పక్కకు తొలగి, అభివ్యక్తి విధానంలో కొత్తదనం, ఔన్నత్యం సాధించడమన్నది ఇతర భారతీయ భాషల్లో ఎలా జరిగిందో తెలుగులో కూడా అలానే జరిగింది. అయినా ఇది సంతోషించదగిన విషయమే. కానీ, తెలుగు కవిత్వంలో వస్తువైవిధ్యం, శిల్పవైవిధ్యం పెరగాలి. ఈ రెండు వైవిధ్యాలు ఇప్పుడు లేవా? అని ప్రశ్నిస్తే ఎందుకు లేవు, ఉన్నాయి. కానీ, అవి ఒక పరిమితికి లోబడి వృత్తపరిధిని దాటలేకపోతున్నాయి, అన్నది సమాధానం. ఇతర భాషల్లోని కవిత్వంలో చోటుచేసుకుంటున్న వస్తుశిల్పాల్లోని వైవిధ్యాన్ని పరిశీలిస్తే తప్ప ఈ సత్యాన్ని గ్రహించలేం. ఆంగ్లకవిత్వాన్ని, బెంగాలీ, అస్సామీ, ఒడియా, పంజాబీ, కన్నడం, త మిళం, మలయాళం లాంటి భారతీయ భాషల కవిత్వ ఆంగ్లానువాదాలనూ ఉన్నత స్థాయి పత్రికల్లో చదవడం ద్వారా ఈ ఉటంకింపు లోని సత్యాన్ని రూఢి చేసుకోవచ్చు. ఆ పత్రికల్లో తెలుగు కవితల ఆంగ్లానువాదాలు అత్యంత అరుదుగా అచ్చవుతాయి. కాబట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయి కవిత్వాన్ని చదవడమే కాకుండా దాన్ని జాగ్రత్తగా పరిశీలించాలన్న మాట. లేకపోతే ఆ భాషల కవిత్వంలోని కొత్త ధోరణులు మనకు పరిచయం కావు. వాటిని చదివితే తప్ప, కవిత్వాన్ని ఇట్లా కూడా రాయొచ్చా అని విస్తుపోయే అవకాశం ఎక్కడినుంచి వస్తుంది!? ఏదైతే మన మస్తిష్కానికి తెలియదో, దాన్ని మన కళ్లు దర్శించలేవు అన్నాడొక మహానుభావుడు. కొత్త రీతులతో పరిచయం మనం కూడా కొత్తపుంతలు తొక్కేలా చేసి, ప్రయోజనాన్ని చేకూర్చుతుంది. 'పద్ధతులను/ధోరణులను' అనుసరిస్తూ రాసినంత మాత్రాన ఎవరి రచనలైనా కాపీ రచనలు అయిపోవు. తెలుగు కవిత్వపు స్థాయి ఇతర భాషల్లో కన్న తక్కువగా ఉన్నదని అనడం లేదు. వస్తువైవిధ్యం, శిల్ప వైవిధ్యం పెరగాలనేదే ఇక్కడ చెప్పదల్చుకున్న ముఖ్య ఉద్దేశం. ఎప్పుడైతే సామాజికత, సామాజిక ప్రయోజనం, సామాజిక స్పృహ కవిత్వంలో తప్పనిసరిగా ఉండవలసిన అంశాలు అనే అభిప్రాయాన్ని స్థిరపరచుకుంటామో, అప్పుడే మన కవిత్వంలో వస్తువులు సగానికి పైగా అదృశ్యమవుతాయి. అదేవిధంగా ప్రేమ, బాల్యం, అమ్మ, నాన్న, పుట్టిన ఊరు వీటి గురించే పదేపదే రాయడం వల్ల అవి అరిగిపోయిన వస్తువులుగా మారిపోతాయి.. మారిపోయాయి కూడా. సామాజికతను కలిగిన వస్తువులతో కవిత్వం రాయడం మంచిదే కానీ, తక్కినవి తప్పకుండా నిరసించదగినవి అని అనలేం కదా! కాబట్టి, అన్నిరకాల అంశాలనూ స్వీకరించగల దృక్పథాన్ని అలవర్చుకుంటే, కవిత్వంలో వస్తువైవిధ్యం పెరుగుతుంది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది. పాత అంశాలనే వస్తువులుగా స్వీకరించినా శైలిలో గాని, శిల్పంలో గాని ఏదైనా కొత్తదనాన్ని ప్రవేశపెడితే, అది కొంతవరకు నయం. అలా కానిపక్షంలో కొంతకాలం తర్వాత మన కవిత్వంలో మొనాటనీ (ఏకరూపత తాలూకు విసుగు) ఏర్పడుతుంది. శిల్పంలో విశిష్టతను సాధించడం కష్టమైన పని. కానీ, శ్రేష్ఠమైన శిల్పం వల్లనే కవిత్వానికి గరిమ సిద్ధిస్తుంది. ఒక వ్యక్తిని కవిగా చేసేది శిల్పమే. శిల్పశ్రేష్ఠత ప్రతిభకు నిదర్శనం అన్నది వివాదరహితమైన విషయం. మంచి వస్తువును స్వీకరించేందుకు ప్రతిభ అవసరం లేదని కూడా చెప్పవచ్చు. మంచి వస్తువును ఎంచుకుని దాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రతిభ ఉంటుంది కానీ, కేవలం వస్తువును ఎంపిక చేసుకోవడంలోనే ఉండదు. కవిత్వం కోసం మంచి వస్తువులను స్వీకరిస్తే అది కవిని 'మంచి వ్యక్తి'గా, లేదా అభ్యుదయ వ్యక్తిగా నిలబెట్టే అవకాశముంది. శిల్పం చాలా ముఖ్యమైనదని చెప్పినంత మాత్రాన వస్తువును చిన్నచూపు చూసే అవసరం లేదు. వస్తువు, శిల్పం రెండూ బాగుండాలి. కానీ, మనం అనుకునేవే మంచి వస్తువులు కానవసరం లేదని గ్రహించాలి. కళ, శిల్పం అనే మాటలు ఇవాళ తిట్టుపదాలైపోయి, వస్తువు, సామాజికతలు అధిక అభిమానాన్ని చూరగొంటున్నాయి. ఒకవేళ సామాజికత అవసరం అని చెప్పినా, అది ఒకే రకమైనదిగా ఎందుకుండాలి? బడుగు జీవుల మీద సహానుభూతితో రాయడం, సంపన్నులనూ దోపిడీదారులనూ విమర్శిస్తూ, నిరసిస్తూ రాయడం, లోకంలోని అన్యాయాలను అపసవ్యతలను చీల్చి చెండాడటం వీటిని మాత్రమే సామాజికతతో కూడిన రచనా విధానాలుగా పరిగణించాలా? సమాజంతో సంబంధం కలిగి ఉన్న మరెన్నో ఇతర విషయాలను కవితా వస్తువులుగా ఎన్నుకుంటే, సామాజికతను చొప్పించడంతో పాటు వైవిధ్యాన్ని చూపినవాళ్లమవుతాం. ఉదాహరణకు, ఏనుగు నరసింహారెడ్డి రాసిన 'గాయపడ్డాకే' అనే కవితను పరిశీలిద్దాం. అందులోని కొన్ని పంక్తులను ఇక్కడ ఇస్తున్నాను.

**చదవండి:** దారిలో నడుస్తుంటే 'చక్కగా నడవరాదా' అంటారొకరువాహనం మీద పోతుంటే డ్రైవింగ్ ఎక్కడ నేర్చుకున్నావంటారొకరు ఏదైనా వస్తువు ధర అడుగుతుంటే నీకు బేరం చేయడం వచ్చా అని దెప్పిపొడుస్తుంది ఆవిడ అన్ని చురకత్తుల్ని తప్పించుకోవాలనుకుంటాను చివరికి గాయపడ్డాకే ఇల్లు చేరుకుంటాను ఈ కవితలో సామాజికత లేదని చెప్పగలమా? ఇటువంటి కవితలు మరెన్నో కూడా మన సాహిత్యంలో ఉంటాయి. దీన్ని కేవలం ఒక శాంపిల్‌గా చూపిస్తున్నాను. కవిత్వంలో సామాజికత లేనంత మాత్రాన కవిత్వ ఊహలోని విశిష్టతను, వినూత్నత్వాన్ని ఇష్టపడకూడదా? ఏ కొత్తదనమూ లేని, అరిగిపోయిన వస్తువులతో రాసిన కవిత్వాన్ని అభిమానిస్తాం కానీ, కల్పనలో వైవిధ్యాన్ని చూపించే కవితలను సామాజికత లేదనే నెపంతో తిరస్కరిస్తాం చిత్రంగా! కేవలం నవ్యత కారణంగానైనా అటువంటి కవిత్వాన్ని అభినందించవచ్చు. శంభు ఆర్ రాసిన ఆంగ్ల కవితకు తెలుగు అనువాదంలోని ఒక భాగాన్ని ఇస్తున్నాను. చదివి, వస్తువులోని %ఋుతీఅవీఎ% ని ఆనందించండి. ఫుట్ పాత్ మీదనుండి రోడ్డుమీదికి అడుగు వేస్తూ, పెద్ద వానచినుకులను సామూహిక ఆత్మహత్యల నుండి రక్షించేందుకు నా గొడుగును విప్పుతాను అభిజాత్యం అతిగా వున్న చినుకులు పైన మెరిసే లోహపు శలాక మొనమీద దూకి తమను తాము అంతమొందించుకుంటాయి మిగతావి టప్పుమని మెత్తని శబ్దం చేస్తూ నల్లని గుడ్డమీద పడుతై సామాజికత అనే విషయాన్ని పక్కనపెట్టి చూస్తే, (లాగా)ను వస్తువు చేసుకుని ఆంగ్ల కవితను రాశాడొకాయన! అదేవిధంగా మరి అనేది ఒక ఆంగ్లకథకు శీర్షిక. నిజానికి ఈ రెండు ఆత్మాశ్రయ రచనలు కావు. సమాజపు పోకడలతో పరోక్షమైన సంబంధం కలిగి ఉన్నవే. అనే ప్రశ్నను ఇతివృత్తం చేసుకొని కథను అల్లడం ఎంత అపురూపమైన విషయం! ఈ కవిత, కథలు జాతీయ స్థాయిని కలిగిన ప్రసిద్ధ పత్రికల్లో వచ్చాయి. ఇట్లా అరుదైన చిన్న అంశాలను వస్తువులుగా, ఇతివృత్తాలుగా చేసుకుని వాటి చుట్టూ మంచి శిల్పాన్ని అల్లుతూ రచనలు చేయడం వస్తువైవిధ్యానికి, శిల్పవైవిధ్యానికి తోడ్పడుతుంది. అయితే, అలా రాయడం వల్ల సమాజానికి ఏం ప్రయోజనం చేకూరుతుంది, అనే ఒక ప్రశ్న తలెత్తుతుంది ఇక్కడ. సమాజానికి పెద్దమొత్తంలో చేకూరకపోయినా సాహిత్యానికి చేకూరుతుంది కదా అంటే, అది వృథా అనేవాళ్లుంటారు మనలో చాలా మంది. అంటే ఒకే పద్ధతిలో డైరెక్ట్‌గా రాసినవే మంచివి అని అర్థం. ఇట్లాంటి వైఖరి వలన తెలుగు కవిత్వంలో వస్తుశిల్పాల వైవిధ్యం కొరవడుతున్నది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది.

# సింధు గంగా.. రెండింటిలో ఏ నది పెద్దది?






పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి తర్వాత సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం నుండి, సింధు నది వార్తల్లో నిలిచింది. దాదాపు 3000 కిలోమీటర్ల పొడవున్న ఈ నదిని పాకిస్తాన్ జీవనాధారంగా పరిగణిస్తారు. గంగా నదిని భారతదేశం జీవనాధారంగా పరిగణిస్తున్నట్లే.. కోట్ల విలువైన వ్యాపారం సింధు నది నీటితోనే నడుస్తుంది. సింధు - గంగా నది రెండింటిలో ఏ నది పెద్దది? ఏ నది నీరు ఎక్కువగా ప్రవహిస్తుంది? రెండు నదుల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం. సింధు - గంగా.. రెండు నదులు హిమాలయాల ఒడి నుంచే ఉద్భవించాయి. కానీ వాటి దిశలు మాత్రం పూర్తి భిన్నంగా ఉంటాయి. నదుల విభజనలాగే దేశాలు కూడా విడిపోయాయి. కానీ కోట్లాది మంది ప్రజలు ఈ రెండు నదుల నీటిపై ఆధారపడి ఉన్నారు.

సింధు - గంగా.. రెండు నదులు హిమాలయాల ఒడి నుంచే ఉద్భవించాయి. కానీ వాటి దిశలు మాత్రం పూర్తి భిన్నంగా ఉంటాయి. నదుల విభజనలాగే దేశాలు కూడా విడిపోయాయి. కానీ కోట్లాది మంది ప్రజలు ఈ రెండు నదుల నీటిపై ఆధారపడి ఉన్నారు.

1 / 6

సింధు నది దాని మూలమైన చైనాలోని బోఖర్ చు హిమానీనదం నుంచి అరేబియా సముద్రం వరకు 3180 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. సింధు నది సెకనుకు సగటున 6000 నుండి 7000 క్యూబిక్ మీటర్ల నీటిని (క్యూసెక్స్) తనతో ప్రయాణంలో తీసుకువెళుతుంది.

సింధు నది దాని మూలమైన చైనాలోని బోఖర్ చు హిమానీనదం నుంచి అరేబియా సముద్రం వరకు 3180 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. సింధు నది సెకనుకు సగటున 6000 నుండి 7000 క్యూబిక్ మీటర్ల నీటిని (క్యూసెక్స్) తనతో ప్రయాణంలో తీసుకువెళుతుంది.



2 / 6

గంగా నది తన జన్మస్థలమైన గంగోత్రి హిమానీనదం నుంచి బంగాళాఖాతం వరకు 2,252 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గంగా నది సెకనుకు సగటున 12,000 నుండి 16,000 క్యూబిక్ మీటర్ల నీటిని తనతో పాటు బంగాళాఖాతం వైపుగా తీసుకువెళుతుంది. భారతదేశంలో సింధు నది 710 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నందున గంగా నది సింధు కంటే పెద్దదిగా పరిగణించడం జరిగింది.

గంగా నది తన జన్మస్థలమైన గంగోత్రి హిమానీనదం నుంచి బంగాళాఖాతం వరకు 2,252 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గంగా నది సెకనుకు సగటున 12,000 నుండి 16,000 క్యూబిక్ మీటర్ల నీటిని తనతో పాటు బంగాళాఖాతం వైపుగా తీసుకువెళుతుంది. భారతదేశంలో సింధు నది 710 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నందున గంగా నది సింధు కంటే పెద్దదిగా పరిగణించడం జరిగింది.

3 / 6

సింధు నది టిబెట్ (చైనా) నుండి ప్రారంభమై భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ద్వారా పాకిస్తాన్‌లోకి ప్రవేశిస్తుంది. సింధు నది అతిపెద్ద భాగం ఇక్కడ ఉంది. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్లు ఉంటుంది.

సింధు నది టిబెట్ (చైనా) నుండి ప్రారంభమై భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ద్వారా పాకిస్తాన్‌లోకి ప్రవేశిస్తుంది. సింధు నది అతిపెద్ద భాగం ఇక్కడ ఉంది. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్లు ఉంటుంది.

4 / 6

గంగానది భారతదేశంలోని ఉత్తరాఖండ్ పర్వతాల నుంచి ఉద్భవించి ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ మైదానాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత అది బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడ దీనిని పద్మ అని పిలుస్తారు. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.09 మిలియన్ చదరపు కిలోమీటర్లు.

గంగానది భారతదేశంలోని ఉత్తరాఖండ్ పర్వతాల నుంచి ఉద్భవించి ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ మైదానాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత అది బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడ దీనిని పద్మ అని పిలుస్తారు. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.09 మిలియన్ చదరపు కిలోమీటర్లు.

5 / 6

గంగా నది ప్రధాన ఉపనదులలో యమునా, ఘఘ్రా, కోసి, గండక్, సన్, చంబల్ ఉన్నాయి. సింధు నదికి ప్రధాన ఉపనదులు చీనాబ్, సట్లెజ్, బియాస్, రావి నదులు ఉన్నాయి. భారత్ - పాకిస్తాన్‌లలో దాదాపు 30 కోట్ల మంది సింధు నదీ పరీవాహక ప్రాంతంపై, భారతదేశం- బంగ్లాదేశ్‌లలో దాదాపు 40 కోట్ల మంది గంగా నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడి ఉన్నారు.

గంగా నది ప్రధాన ఉపనదులలో యమునా, ఘఘ్రా, కోసి, గండక్, సన్, చంబల్ ఉన్నాయి. సింధు నదికి ప్రధాన ఉపనదులు చీనాబ్, సట్లెజ్, బియాస్, రావి నదులు ఉన్నాయి. భారత్ - పాకిస్తాన్‌లలో దాదాపు 30 కోట్ల మంది సింధు నదీ పరీవాహక ప్రాంతంపై, భారతదేశం- బంగ్లాదేశ్‌లలో దాదాపు 40 కోట్ల మంది గంగా నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడి ఉన్నారు.

# ఈ బైక్స్ సూపర్ స్మార్ట్.. లుక్స్‌తో పాటు అదిరేలా ఫీచర్స్..!







ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ వాడకం బాగా పెరిగింది. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ మన జీవితంలో భాగమైపోయింది. ఈ నేపథ్యంలో చాలా బైక్ కంపెనీలు స్మార్ట్ ఫోన్ కనెక్టవిటీతో పాటు టచ్ స్క్రీన్ సదుపాయంతో బైక్స్‌ను లాంచ్ చేస్తున్నాయి. ముఖ్యంగా యువతను అమితంగా ఆకర్షిస్తున్న సూపర్ బైక్‌లు టచ్ స్క్రీన్ ఫెసిలిటీతో ఆకట్టుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో అందుబాటులో ఉన్న టాప్-5 బైక్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. బజాజ్ డామినార్ 400 బైక్ రూ.2.38 లక్షల ధరతో లాంచ్ చేశారు. ఈ బైక్ డాట్-మ్యాట్రిక్స్ ఎల్‌సీడీ/టీఎఫ్‌టీ - శైలి ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంది. ఇది బజాజ్ రైడ్ యాప్ ద్వారా బ్లూటూత్ కనెక్టివిటీని అందిస్తుంది. కాల్/ఎస్ఎంఎస్ హెచ్చరికలు, సంగీత నియంత్రణకు మద్దతు ఇస్తుంది. బ్లూటూత్ ఇంటిగ్రేషన్‌తో, డిస్ప్లే టర్న్-బై-టర్న్ నావిగేషన్ సూచనలను అందిస్తుంది. రైడర్లు రైడ్ చేసే సమయం, సగటు ఇంధన సామర్థ్యం, ల్యాప్ టైమర్ వంటి రియల్ టైమ్ గణాంకాలను యాక్సెస్ చేయవచ్చు. ఈ బైక్ 373.3% లిక్విడ్-కూల్డ్ సింగిల్- సిలిండర్ ఇంజిన్‌తో ఆకర్షిస్తుంది.

హీరో కరిజ్మా ఎక్స్ఎంఆర్ బైక్ రూ 1.81 లక్షల ధరతో అందుబాటులో ఉంటుంది. 4.2 అంగుళాల ఫుల్ కలర్ టీఎఫ్‌టీ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్‌తో పాటు హీరో కనెక్ట్ యాప్ ద్వారా బ్లూటూత్ కనెక్టివిటీ అందుబాటులో ఉంది. అందువల్ల కాల్స్, ఎస్ఎంఎస్ అలర్ట్స్, మ్యూజిక్ కంట్రోల్, ఫోన్ బ్యాటరీ స్టేటస్‌ను తెలుసుకోవచ్చు. క్లస్టర్ రియల్-టైమ్ ఇంధన సామర్థ్యం, గేర్ షిఫ్టు, తక్కువ-ఇంధన హెచ్చరికలు, యాంబియంట్ లైట్ సర్దుబాట్లను కూడా ప్రదర్శిస్తుంది. ఈ బైక్ 124.7 సీసీ సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో రైడర్లకు కొత్త అనుభూతిని ఇస్తుంది.

హెరీండా ఎన్ఎక్స్ 200 బైక్ రూ. 1.69 లక్షల ధరతో అందుబాటులో ఉంటుంది. ఈ బైక్‌లో పాత ఎల్‌సీడీ సెటప్ స్థానంలో 4.2 అంగుళాల ఫుల్ కలర్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్‌తో ఆకట్టుకునేలా డిజైన్ చేశారు. హెరీండా రోడిసింక్ యాప్ ద్వారా బ్లూటూత్ కనెక్టివిటీని అనుమతిస్తుంది. అలాగే కాల్/ఎస్ఎంఎస్ అలెర్ట్స్, సంగీత కంట్రోల్, ఫోన్ బ్యాటరీ స్టేటస్‌ను కూడా చూపుతుంది. అయితే టర్న్- బై-టర్న్ నావిగేషన్‌తో పాటు 184.4 సీసీ ఎస్ఐ ఇంజిన్‌తో ఆకట్టుకుంటుంది.

కేటీఎమ్ 390 డ్యూక్ బైక్ రూ.2.96 లక్షల ధరతో లాంచ్ చేశారు. ఈ బైక్‌లో డ్యూక్ రేస్-ఫోకస్డ్, బ్లూటూత్-ఎనేబుల్డ్ 5 అంగుళాల టీఎఫ్‌టీ డిస్ ప్లే ఆకట్టుకుంటుంది. అలాగే కేటీటం కనెక్ట్ యాప్ ద్వారా స్మార్ట్ ఫోన్‌ను కనెక్ట్ చేసి హ్యాండిల్ బార్ స్విచ్ల ద్వారా కాల్/మెసేజ్ అలర్టు, మ్యూజిక్ కంట్రోల్‌ను ఎనేబుల్ చేయవచ్చు. డౌన్లోడ్ చేసిన మ్యాప్లతో టర్న్-బై-టర్న్ నావిగేషన్ అందుబాటులో ఉంది 398.63 సీసీ సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత.

టీవీఎస్ అపాచీ ఆర్టిఆర్ 310 బైక్ రూ.2.49 లక్షల ధరతో కొనుగోలుకు అందుబాటులో ఉంది. స్మార్ట్ ఎక్స్ కనెక్ట్‌తో బ్లూటూత్-ఎనేబుల్డ్ 5 అంగుళాల ఫుల్ కలర్ టీఎఫ్‌టీ రేస్ కంప్యూటర్ స్క్రీన్‌తో ఆకట్టుకుంటుంది. టీవీఎస్ కనెక్ట్ యాప్ ద్వారా మీ ఫోన్‌కు ఈ స్క్రీన్ లింక్ అవతుంది. ఇంటిగ్రేటెడ్ జీపీఎస్ ద్వారా కచ్చితమైన టర్న్-బై-టర్న్ నావిగేషన్‌ను అందిస్తుంది. ఈ బైక్ 312.2 సీసీ సింగిల్ సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో ఆకర్షిస్తుంది.

# పని చేస్తే సరే.. ఖాళీగా ఉంటే కుదరదు..టీసీఎస్ ఉద్యోగులకు కొత్త విధానం

ఏ సంస్థ అయినా ప్రగతి పథంలో పయనించడానికి ఉద్యోగుల పనితీరు చాలా కీలకం. వారందరూ ఆ సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించినప్పుడే ఉన్నత స్థానానికి చేరుకుంటుంది. దీని వల్ల ఆ కంపెనీతో పాటు ఉద్యోగులకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుంది. దీనిలో భాగంగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తన ఉద్యోగుల కోసం కొత్త పని విధానం తీసుకువచ్చింది. దాని ప్రకారం ప్రతి ఉద్యోగికి ఏడాదికి కనీసం 225 రోజులు క్లయింట్ ప్రాజెక్టుల్లో పనిచేయాలి. గరిష్టంగా 35 రోజులు మాత్రమే బెంచ్ (ప్రాజెక్టు లేని సమయం)లో ఉండవచ్చు. ఈ విధానం జూన్ 12 నుంచి అమల్లోకి వచ్చింది. ఉద్యోగుల ఖాళీ సమయాన్ని తగ్గించి, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసేలా ప్రోత్సాహించడం దీని ప్రధాన ఉద్దేశం.




దిరిసోర్స్ మెనేజ్ మెంట్ గ్రూప్ (ఆర్ఎంజీ) గ్లోబల్ హెడ్ చంద్రశేఖరన్ రామ్ కుమార్ ఈ కొత్త పని విధానాన్ని రూపొందించారు. టీసీఎస్ లోని శ్రామిక శక్తి విస్తరణను ఆర్ఎంజీ పర్యవేక్షిస్తుంది. ప్రతి ప్రాజెక్టుకు ప్రతిభ కలిగిన వారిని కేటాయించేలా చూస్తుంది. ఉద్యోగులందరికీ అన్ని సమయాల్లో ప్రాజెక్టులు కేటాయిస్తుంది. కొత్త విధానం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. ఉద్యోగులు ఎక్కువ కాలం బెంచ్ లో ఉంటే జీతం, కెరీర్ గ్రోత్, విదేశీ అవకాశాలు తదితర వాటిపై ప్రతి కూల ప్రభావం పడుతుందన్నారు.

కొత్త నిబంధనల ప్రకారం ప్రాజెక్టు లేని ఉద్యోగులు తమకు తాముగా పని వెతుక్కోవాలి. అంటే బెంచ్ లో ఉన్న ఉద్యోగి తమ యూనిట్ లేదా, రీజినల్ ఆర్ఎంజీని సంప్రదించాలి. సంస్థ అందించే అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. తద్వారా తమ నైపుణ్యాలను పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలి. బెంచ్ లో ఉండే ఉద్యోగులు రోజుకు 4 నుంచి 6 గంటల పాటు టీసీఎస్ ఐఇవాల్వ్ ఫ్రోస్కో ప్లే వీఎల్ఎస్ వంటి అంతర్గత ప్లాట్ ఫాంలతో పాటు, లింక్డ్ ఇన్ వంటి బయట వాటిని నేర్చుకోవాలి. ఆర్ఎంజీ సిఫారసు చేసిన విధంగా వ్యక్తిగత సెషన్లకు హాజరుకావాలి.

టీసీఎస్ లో పనిచేసే ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఆఫీసుకు రావాలని నిబంధనలు చెబుతున్నాయి. వారందరూ ఆఫీసు నుంచి పని చేయాల్సి ఉంటుంది. వర్క్ ఫ్రం హెూమ్, ఫ్లెక్సిబుల్ పని ఏర్పాట్లకు అనుమతి ఇవ్వరు. అయితే అత్యవసర సమయలో ఆర్ఎంజీ అనుమతితో తాత్కాలికంగా ఫ్లెక్సిబుల్ పని చేసేలా అవకాశం కల్పిస్తారు. అలాగే ఉద్యోగులు షార్ట్ టర్మ్ ప్రాజెక్టులో ఎక్కువగా ఉండకుండా చూసుకోవాలి. తరచూ ఇలాంటి వాటిలో పనిచేస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

## మ్యూచువల్ ఫండ్స్ లో అధిక రాబడి కావాలా..?

# ఈ జాగ్రత్తలు తీసుకుంటే లాభాల పంటే




డబ్బులు సంపాదించాలని, ఆస్తులను కూడబెట్టాలని, భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు లేకుండా జీవించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. దీని కోసం వివిధ పెట్టుబడి మార్గాల్లో డబ్బులను ఇన్వెస్ట్ చేస్తారు. వాటి నుంచి అధిక రాబడి పొంది ఆర్థిక స్థిరత్వం సాధించాలని భావిస్తారు. బ్యాంకులు అమలు చేసే ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాల (ఎఫ్ డీలు)లో గతంలో డబ్బులను పెట్టుబడి పెట్టేవారు. ఇప్పుడు వాటితో పాటు మ్యూచువల్ ఫండ్స్ లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. వీటికి ఇటీవల ఆదరణ బాగా పెరిగింది. అయితే వీటిలో పెట్టుబడి పెట్టేముందు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవడం చాలా అవసరం. ఈ నేపథ్యంలో ఉత్తమ మ్యూచువల్ ఫండ్ ను ఎలా ఎంపిక చేసుకోవాలో తెలుసుకుందాం. పెట్టుబడిదారుల నుంచి డబ్బులను సేకరించి, వాటితో వివిధ స్టాక్ లు, బాండ్లు, ఇతర ఆస్తులను కొనుగోలు చేసే వాటినే మ్యూచువల్ ఫండ్స్ అంటారు. వీటిని స్టాక్ మార్కెట్ లో అనుభవం కలిగిన మేనేజర్లు నిర్వహిస్తారు. పెట్టుబడిదారుడికి అధిక రాబడి అందించడమే వీరి ప్రధాన లక్ష్యం. పెట్టుబడిదారులు ఆయా మ్యూచువల్ ఫండ్స్ లో వాటాలు, యూనిట్లు కలిగి ఉంటారు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ)లో మ్యూచువల్ ఫండ్స్ రిజిస్టర్ అయి ఉంటాయి.

మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టాలనుకునే వారు కొన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలి. దానిలో భాగంగా అవి ఎన్ని రకాలు, వ్వాటి వల్ల కలిగే లాభాల గురించి తెలుసుకుందాం. మ్యూచువల్ ఫండ్స్ లో ఈక్విటీ, డెట్, హైబ్రిడ్ అనే మూడు రకాలు ఉంటాయి.

### ఈక్విటీ ఫండ్స్

బహిరంగంగా వ్యాపారం నిర్వహిస్తున్న వివిధ సంస్థల్లో స్టాక్ లు, ఈక్విటీని కలిగి ఉన్న పెట్టుబడి సంస్థలను ఈక్విటీ ఫండ్స్ అంటారు. దీర్ఘకాలంలో మూలధనం పెంచడం, రాబడిని సంపాదించడం వీటి ప్రధాన లక్ష్యం. దీని కోసం పెట్టుబడి దారుల నుంచి నిధులు సేకరించి, స్టాక్ లను కొనుగోలు చేస్తాయి.

### డెట్ ఫండ్స్

బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు, స్థిర ఆదాయ ఆస్తులు తదితర డెట్ సాధనాలలో పెట్టుబడిని పెడతాయి. పెట్టుబడిదారుల నుంచి డబ్బులను సమీకరించి, వాటిని కొనుగోలు చేస్తాయి.

### హైబ్రిడ్ ఫండ్స్

స్టాక్ లు, బాండ్లు తదితర ఒకటి కంటే ఎక్కువ విభిన్న ఆస్తి తరగతులను కలిగిన ఉన్న మ్యూచువల్ ఫండ్స్ ను హైబ్రిడ్ ఫండ్స్ అంటారు. అధిక రాబడి, స్థిరమైన ఆదాయం పొందేందుకు ఉపయోగపడతాయి. మ్యూచువల్ ఫండ్స్ ను కొనుగోలు చేసే ముందుకొన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలి. పెట్టుబడి పెట్టే ముందుగానే మీ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. ఎంత పెట్టుబడి పెడుతున్నారు, రాబడి ఎంత రావాలనుకుంటున్నారో అంచనా వేసుకోవాలి. మార్కెట్ ఒడిదొడుకులకు లోబడి మ్యూచువల్ ఫండ్స్ నుంచి రాబడి ఉంటుంది. వాటిని అంచనా వేయడం అసాధ్యం. అయినా మార్కెట్ హెచ్చుతగ్గులను అర్థం చేసుకుంటూ ఉండాలి. మీకు ఎప్పుడైనా అవసరమైనప్పుడు డబ్బులను ఉపసంహరించుకోవడానికి వీలున్న ఫండ్స్ ను ఎంపిక చేసుకోవాలి. మీ ఫండ్ మేనేజర్ వ్యూహాలు, తెలివితేటలతో పోర్టుపోలియోను విస్తరించుకోవడానికి అవకాశం ఉంటుంది. తద్వారా రాబడి కూడా పెరుగుతుంది. మ్యూచువల్ ఫండ్స్ నుంచి వచ్చిన రాబడిపై ఆదాయపు పన్ను చెల్లించాలి. ఆ విషయంపై అవగాహన పెంచుకోవడం చాలా అవసరం.

## లక్ష దాటిన వెండి ధర..!

# బంగారంతో పోటీ పడే రోజులు దగ్గర్లోనే..




వెండి ధరలు గణనీయంగా పెరిగి కిలో రూ.1 లక్షకు పైగా చేరాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించే అంచనాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, రూపాయి బలహీనత వంటి కారణాల వల్ల ఈ పెరుగుదల సంభవించింది. యాక్సిస్ సెక్యూరిటీస్ ప్రకారం, వెండి ధర మరింత పెరిగే అవకాశం ఉంది. ఒకవైపు బంగారం ధర పెరుగుదల చూసి భయపడుతున్న వారికి మరోవైపు వెండి నేనేం తక్కువ కాదు అని చెబుతోంది. తాజాగా వెండి ధర గణనీయంగా పెరిగింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేపో రేటు తగ్గింపు అంచనాలు పెరుగుతున్నాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో జూలై గడువు ముగియడంతో వెండి భవిష్యత్ ఒప్పందాలు 2 శాతానికి పైగా పెరిగి తొలిసారిగా కిలోకు రూ.1.09 లక్షల కీలక స్థాయిని దాటాయి. ఆగస్టు నెల గడువు ముగిసే ఫ్యూచర్స్ కాంట్రాక్టులు బుధవారం లో కిలోకు రూ.1,09,250 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని తాకాయి. అవి వాటి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి అయిన కిలోకు రూ.88,050 నుండి దాదాపు 24 శాతం పెరిగాయి. సెప్టెంబర్ నెల గడువు ముగిసే ఫ్యూచర్ కాంట్రాక్టులు కూడా ఈ రోజు కిలోకు రూ.1,10,420 వద్ద కొత్త ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని తాకాయి. దేశీయ మార్కెట్లో ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. ఇన్వెస్టర్‌గెయిన్ డేటా ప్రకారం.. భారత్‌లో వెండి సగటు ధర కిలోకు రూ.1,10,000గా ఉంది. ముఖ్యంగా చమురు సంపన్న మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా వెండి ధరల పెరుగుదలకు కారణం కావచ్చు. రూపాయి బలహీనత బంగారం, వెండి ధరలకు కూడా మద్దతు ఇవ్వవచ్చు. డాలర్ ఇండెక్స్‌లో అస్థిరత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య ఈ వారం బంగారం, వెండి ధరలు అస్థిరంగా ఉంటాయని పృథ్వీ ఫిన్‌మార్ట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ జైన్ ఇటీవల అన్నారు. యాక్సిస్ సెక్యూరిటీస్ ప్రకారం.. వెండి ధర రూ.107,400 కంటే మరింత పెరిగి రూ.1,11,000, రూ.1,13,000 కు వెళ్తుందని అంచనా వేసింది. ఇలా వెండి ధర పెరుగుతూ పోతే భవిష్యత్తులో బంగారం ధరతో కూడా పోటీ పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## త్వరలో పట్టాలెక్కనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు..


# ఎలా ఉందో చూశారంటే ఆగలేరు!




పూర్తి అందుబాటులోకి రాకమునుపే.. నిర్మాణంలో ఉన్న వందే భారత్ స్లీపర్ ట్రైన్‌కు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో ట్రైన్ లోపలి ఇంటీరియర్, బెడ్లు, సౌకర్యాలన్నీ ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రైళ్లో ప్రయాణించడం అంటే..హై-ఎండ్ హెూటల్‌లో ఒకరాత్రి గడిపిన ఫీలింగ్ తప్పక కలుగుతుందని చెబుతున్నారు. రైలు ప్రయాణికులకు నిజంగానే ఇది గుడ్‌న్యూస్‌గా చెప్పాలి. ఎందుకంటే.. వచ్చే నెల నుండి వందే భారత్ స్లీపర్ రైళ్లు పట్టాలపై పరిగెత్తనున్నాయి. ఈ రైళ్లు రాత్రిపూట ప్రయాణాల కోసం ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. వేగవంతమైన ప్రయాణం, ఆధునిక సౌకర్యాలతోపాటు హాయిగా నిద్రపోయేందుకు అనుకూలంగా బెర్తులు అందుబాటులో ఉండున్నాయి. ప్రస్తుతం ఉన్న సీటింగ్ వందే భారత్ రైళ్లకు కొనసాగింపుగా ఇవి ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందించనున్నట్టు రైల్వే వెల్లడించింది. వందేభారత్ స్లీపర్ కోచ్ రైలుకు సంబంధించిన వీడియో ఒకటి ఇప్పుడు ఇంటర్‌నెట్‌లో చక్కర్లు కొడుతోంది. పూర్తి అందుబాటులోకి రాకమునుపే.. నిర్మాణంలో ఉన్న వందే భారత్ స్లీపర్ ట్రైన్‌కు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో ట్రైన్ లోపలి ఇంటీరియర్, బెడ్లు, సౌకర్యాలన్నీ ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రైళ్లో ప్రయాణించడం అంటే..హై-ఎండ్ హెూటల్‌లో ఒకరాత్రి గడిపిన ఫీలింగ్ తప్పక కలుగుతుందని చెబుతున్నారు. స్లీపర్ కోచ్ వేరియంట్లను ప్రవేశపెట్టడం ద్వారా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను విస్తరించాలని భారత రైల్వే నిర్ణయించింది. ప్రారంభంలో 9 వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఉత్పత్తి చేస్తారు. తదుపరి దశలో ఈ సంఖ్యను 50కి పెంచాలని ప్రణాళికలు వేస్తున్నారు. ఇందుకోసం బెంగళూరులోని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ )కి తయారీ బాధ్యతలు అప్పగించినట్టుగా సమాచారం. ఈ వందేభారత్ రైళ్లు పూర్తిగా మేక్ ఇన్ ఇండియా కింద రూపుదిద్దుకుంటున్నాయి. చెన్నైలోని ఫ్యాక్టరీలో కోచ్‌ల తయారీ శరవేగంగా జరుగుతోంది. గంటకు 160 కి.మీ వేగంతో ఈ ట్రెయిన్ ప్రయాణిస్తుంది.

## రూ.3 వేలతో ఏడాదంతా ప్రయాణం..

# కొత్త ఫాస్టాగ్ పాలసీని తీసుకొచ్చిన కేంద్రం




వాహనదారులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ఫాస్టాగ్ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైవేలపై ప్రయాణాన్ని సులభతరం చేయడానికి కొత్త ఫాస్టాగ్ పాలసీని తీసుకొచ్చింది. అన్ని రహదారులపై ప్రతిసారీ టోల్‌ట్యాక్స్ చెల్లించాల్సిన పనిలేకుండా ఒకేసారి ఏడాదికి చెల్లించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను తీసుకొచ్చింది. ఈ పాస్ ద్వారా వాహనదారులు రూ.3వేలు చెల్లించి ఏడాదంతా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ప్రయాణించొచ్చు. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం ఎక్స్‌లో పంచుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజైన ఆగస్టు 15వ తేదీ నుంచి ఈ వార్షిక పాస్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. యాక్టివేట్ చేసిన పాస్‌లు ఏడాదిపాటు లేదా 200 ట్రిప్పులు (ఏది ముందైతే అది) చెల్లుబాటు అవుతాయని వెల్లడించారు. కార్లు, వ్యాన్లు వంటి నాన్ కమర్షియల్ వాహనాలకు మాత్రమే ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ పాస్ యాక్టివేషన్ కోసం త్వరలోనే లింక్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు నితిన్ గడ్కరీ వెల్లడించారు. రాజ్‌మార్గ్ యాప్‌తోపాటు వెబ్‌సైట్లలో ఈ లింగ్ అందుబాటులోకి వస్తుందన్నారు.

## ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు..


# నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి. యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఈ ప్రభావం దేశీయ మార్కెట్లపై ప్రభావం పడింది. అదే సమయంలో మెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం బుధవారం రాత్రి వెలువడనున్న నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 81,314.62 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత సూచీలు లాభాల్లోకి దూసుకెళ్లాయి. కొద్దిసేపటికే మళ్లీ ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో 81,858.97 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,237.01 పాయింట్లకు చేరింది. చివరకు 138 పాయింట్ల నష్టంతో 81,444.66 వద్ద ముగిసింది. నిఫ్టీ 41 పాయింట్లు పతనమై 24,812.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1486 షేర్లు లాభపడగా.. 2,342 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో టీసీఎస్, అదానీ పోర్ట్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌యూఎల్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా లాభాలను ఆర్జించాయి. రంగాల వారీగా, ఆటో, ప్రైవేట్ బ్యాంక్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మినహా, అన్ని ఇతర సూచీలు ఐటీ, మీడియా, మెటల్, ఆయిల్, గ్యాస్, రియాల్టీ 0.5-1 శాతం పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 0.3 శాతం పడిపోయాయి.



## బికినీ సూట్‌లో గ్లామర్‌తో మతిపోగొడుతున్న ప్రగ్యా జైస్వాల్



## థగ్ లైఫ్ రిలీజ్ చేయాల్సిందే.. కర్నాటకకు సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ: కమల్‌హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయాల్సిందే అని, అది ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్‌ను రిలీజ్ చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే అని కోర్టు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటామని బెదిరిస్తున్న వారిని నియంత్రించాలని, దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సుప్రీంకోర్టు తెలిపింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తమిళం నుంచే కన్నడ భాష పుట్టినట్లు ఫిల్మ్ స్టార్ కమల్‌హాసన్ ఇటీవల వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది. దీంతో అతను నటించిన థగ్‌లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయకుండా అడ్డుకున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కమల్‌హాసన్ కోర్టును ఆశ్రయించారు. సుప్రీం చివాట్లతో దిగివచ్చిన కర్నాటక ప్రభుత్వం నిరసనకారులపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటున్నవారికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సుప్రీం తీర్పుతో సంతృప్తి చెందానని, కేసును మూసివేస్తున్నట్లు కమల్ తెలిపారు. కేసు వాదనల సమయంలో కర్నాటక సర్కారు ఇచ్చిన హామీలను ధర్మాసనం ఆలకించింది. ఒకవేళ ఎవరైనా సినిమాను అడ్డుకుంటే వారిపై కర్నాటక సర్కారు తీవ్ర చర్యలు తీసుకుంటుందని సుప్రీం తెలిపింది. ఒకవేళ థగ్‌లైఫ్ సినిమా రిలీజైతే .. థియేటర్లకు రక్షణ కల్పించనున్నట్లు కర్నాటక ప్రభుత్వం కోర్టు చెప్పింది. జూన్ 5వ తేదీన థగ్‌లైఫ్ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ వివాదం వల్ల కర్నాటకలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేశారు.

## యంగ్ హీరో తేజ సజ్జా అరుదైన ఘనత



యంగ్ హీరో తేజ సజ్జా తన సినీ ప్రస్థానంలో అరుదైన ఘనతను సాధించారు. బాల నటుడిగా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన తేజ.. చూడాలని వుంది, రాజకుమారుడు, కలిసుందాం రా, ఇంద్ర వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో తన నటనతో గుర్తింపు పొందారు. 2005లో వచ్చిన బోన్సాయ్ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకుని తన టాలెంట్‌ను నిరూపించుకున్నారు. ఇప్పుడు హీరోగా కూడా అదే స్థాయిలో విశేష గుర్తింపు పొందుతున్నారు. హనుమాన్ చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో అభిమానాన్ని సంపాదించిన తేజ సజ్జా, మరో ప్రతిష్టాత్మక అవార్డు తన ఖాతాలో వేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 నుండి 2024 మధ్య విడుదలైన సినిమాలకు గద్దర్ సినీ పురస్కారాలను ప్రదానం చేసింది. అందులో భాగంగా, 2023కి గాను ఉత్తమ ద్వితీయ చిత్రం (బెస్ట్ సెకండ్ ఫిల్మ్) విభాగంలో తేజసజ్జా హనుమాన్ చిత్రం అవార్డును గెలుచుకుంది. బాల నటుడిగా నంది అవార్డు, హీరోగా గద్దర్ పురస్కారం అందుకొని అరుదైన రికార్డు సాధించిన నటుడిగా నిలిచారు. ప్రస్తుతం తేజ మరో సూపర్ హీరో మూవీ మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుత స్పందన లభిస్తోంది. హనుమాన్ తరువాత తేజ నుంచి వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## ఆంధ్రప్రదేశ్‌లో 'కుబేర' టికెట్ ధరల పెంపు




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సినిమా టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.75 (జీఎస్టీ అదనం) వరకు టికెట్ ధరలు పెంచుకోవచ్చు. పెరిగిన ధరలను బట్టి చూసుకుంటే.. మల్టిప్లెక్స్‌లలో అయితే రూ. 270, సింగిల్ స్క్రీన్స్‌లలో రూ. 240 వరకు టికెట్ ధర ఉండబోతుంది. ఈ పెరిగిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల పాటు అమలులో ఉంటాయి. దాదాపు 3 గంటల రన్‌టైంతో వస్తున్న ఈ చిత్రంపై తెలుగుతో పాటు తమిళంలో భారీ అంచనాలు ఉన్నాయి.



## అప్పట్లో తెలుగులో ఓ మూవీ.. ఇప్పుడు రీఎంట్రీ ఇస్తానంటున్న బ్యూటీ

ఒకప్పుడు సౌత్ సినిమాలంటే చిన్నచూపు ఉండేది కానీ ఇప్పుడు దక్షిణాది చిత్రాలు దేశాన్నే ఏలుతున్నాయి. ఖండాలు దాటి ప్రపంచ సినిమాను తమవైపు తిప్పుకునేలా చేస్తున్నాయి. అందుకే సౌత్ సినిమాలు చేయడానికి హీరోయిన్లు కూడా నూతన ఉత్సాహం చూపిస్తున్నారు. హిందీ బిగ్‌బాస్ 18 ఫేమ్, హీరోయిన్ యామిని మల్హోత్రా కూడా దక్షిణాదిన రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. దంత వైద్యురాలు అయిన యామిని తెలుగులో చుట్టాలబ్బాయి సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. తాజాగా బాలీవుడ్ బబుల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో యామిని మాట్లాడుతూ.. నేడు సౌత్‌లో చెప్తున్న కథలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అక్కడి కథలు, స్క్రీన్‌ప్లే, విజన్ కూడా అన్నీ కూడా ప్రత్యేకంగా ఉంటాయి. బలమైన పాత్రలే ఎక్కువగా కనిపిస్తాయి. కాబట్టి సౌత్‌లోకి మరోసారి ప్రవేశించడానికి ఇదే సరైన సమయం అని నాకనిపిస్తోంది. తెలుగులో, పంజాబీలో చేసిన సినిమాలు రెండూ ఒకేరోజు విడుదలైనప్పుడు చాలా ఎగ్జయిట్ అయ్యాను. అయితే అప్పుడు పంజాబీ సినిమాపైనే ఎక్కువ మొగ్గు చూపాను. ఎందుకంటే ఆ భాష నాకు కంఫర్టబుల్‌గా అనిపించేది. తెలిసినవాళ్లు కూడా ఉండటంతో ఇక్కడ ఎదగడం ఈజీ అనుకున్నాను. భాష అడ్డంకి అనుకున్నాను. కానీ అది నిజం కాదని అనుభవంతో తెలుసుకున్నాను అని యామిని చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ 'చిల్ మార్ నా బ్రో' మూవీతో ఇటీవలే బాలీవుడ్‌లో అడుగుపెట్టింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332